
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5
విశాఖపట్నం
జిల్లా వార్తలు
మంగళవారం 2 ఏప్రిల్ 2024



కూటమిగా...


విజయ సంకేతం చూపుతున్న అభ్యర్థులు, నేతలు

విశాఖపట్నం లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో కూటమి (తెలుగుదేశం, జనసేన, బీజేపీ) తరపున పోటీ చేస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులంతా ఒకే వేదికపైకి వచ్చారు. సోమవారం ఉదయం ఎంవీపీ కాలనీలోని డబుల్‌రోడ్డులో అప్పుఘర్ సమీపాన ఎంపీ అభ్యర్థి ఎం.శ్రీభరత్ ఎన్నికల కార్యాలయం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అసెంబ్లీ అభ్యర్థులు గంటా శ్రీనివాసరావు (భీమిలి), వెలగపూడి రామకృష్ణబాబు (విశాఖ తూర్పు), విష్ణుకుమార్‌రాజు (ఉత్తరం), వంశీకృష్ణ శ్రీనివాస్ (దక్షిణం), గణబాబు (పశ్చిమ), పల్లా శ్రీనివాసరావు (గాజువాక), కోళ్ల లలితకుమారి (ఎస్.కోట)తో పాటు పార్లమెంటరీ నియోజకవర్గ పార్టీ అధ్యక్షుడు గండి బాబ్జీ, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, పట్టాభి హాజరయ్యారు. - వార్త I పేజీలో

నారసింహ యజ్ఞం సంపూర్ణం


పూర్ణాహుతి చేస్తున్న అర్చకులు


సింహాచలం వరాహ లక్ష్మీనృసింహస్వామి ఆల ప్రాంగణంలో గత నెల 26వ తేదీ నుంచి నిర్వహిస్తున్న చతుర్వేద హవన పూర్వక పాంచాహ్నిక పంచ కుండాత్మక శ్రీసుదర్శన నారసింహ మహాయజ్ఞం సోమవారం మహా పూర్ణాహుతి శాంతి కల్యాణాలతో ముగిసింది. మంగళవాయిద్యాలు, వేద మంత్రోచ్ఛారణలు, భక్తుల నారసింహ నామస్మరణల నడుమ మహా పూర్ణాహుతిని సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. - వార్త I పేజీలో

అర్ధాకలితో నిర్మాణ రంగ కార్మికులు

ఉత్తరాంధ్రలోని మూడు ఉమ్మడి జిల్లాల నుంచి పనుల కోసం లక్షన్నర మంది వరకూ విశాఖ రాక

వైసీపీ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తరువాత ఇసుక కొరత

- నెలకు కనీసం వారం రోజులు కూడా పనులు దొరకని పరిస్థితి
- స్వగ్రామాలకు వెళ్లిపోయిన వేలాది మంది...
- మరోవైపు సంక్షేమ బోర్డు రద్దు
- అందులోని నిధులు మళ్లింపు
- కార్మికులకు అందని సాయం
- గతంలో ప్రమాదవశాత్తూ ఎవరైనా చనిపోతే రూ.5 లక్షలు, సాధారణ మరణమైతే రూ.2 లక్షలు సాయం
- వివాహాలకు, చదువులకు కూడా ఆర్థిక సహాయం
- ఇప్పుడు ఆ పరిస్థితే లేదని వాపోతున్న కార్మికులు
- తమ బాగోగులు పట్టించుకునే వారికే వచ్చే ఎన్నికల్లో మద్దతు ఇస్తామంటూ ప్రకటనలు



విశాఖపట్నం, ఏప్రిల్ 1 (ఆంధ్రజ్యోతి):

'మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే భవన నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికులకు అండగా ఉంటుంది. ప్రమాదవశాత్తూ ఏమైనా జరిగితే కుటుంబాలను ఆదుకునే బాధ్యతను తీసుకుంటుంది'

...ఇదీ ప్రతిపక్షంలో ఉండగా

వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ.

పాదయాత్ర సమయంలో తనను భవన నిర్మాణ రంగ కార్మికులు కలిసినప్పుడల్లా ఆయన ఇదే మాట చెప్పేవారు. కానీ, అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన హామీని విస్మరించారు. మేలు చేయకపోగా తీవ్ర ఇబ్బందులకు గురిచేసే నిర్ణయాలు తీసుకున్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత భవన నిర్మాణ రంగ కార్మికులు పలు రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఇసుక కొరత ఏర్పడి నిర్మాణ రంగ కార్మికులకు పనులు లేకుండా పోయాయి. 2019 నుంచి 2022 వరకూ నెలలో కనీసం వారం రోజులు కూడా పనులు దొరకని పరిస్థితిని కార్మికులు ఎదుర్కొన్నారు. ఈ మధ్యలోనే కరోనా రావడం, ఆ తరువాత పనులు నిలిచిపోవడం వంటి కారణాలతో భవన నిర్మాణ రంగంలో ... మిగతా 6వ పేజీలో

ఐదేళ్లలో ఒక్కసారి కూడా మా గురించి ఆలోచించలేదు

- కోటా సత్తిబాబు, తాపీమేస్త్రి, అల్లిపురం



గతంలో ఎన్నడూ లేని విధంగా భవన నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చేసేందుకు పనులు కూడా దొరకడం లేదు. ఇసుక కొరతతో పనులు లేక ఎంతోమంది సొంత ఊళ్లకు వెళ్లిపోయారు. ఆశించిన స్థాయిలో నిర్మాణాలు జరగకపోవడంతో పనులకు వెతుక్కోవాల్సిన దుస్థితి ఏర్పడింది. కార్మికులకు అండగా ఉండాల్సిన ప్రభుత్వం ఆ దిశగా ఆలోచన చేయలేదు. ఐదేళ్లలో ఒక్కసారి కూడా కార్మికుల గురించి ఈ ప్రభుత్వం పట్టించుకోలేదు. భవన నిర్మాణ రంగ కార్మికులకు అండగా ఉండే ప్రభుత్వాలకే కార్మికులు మద్దతు ఉంటుంది.

కార్మిక బోర్డును తక్షణమే పునరుద్ధరించాలి

- పడాల రమణ, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (ఏఐటీయూసీ)



వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే భవన నిర్మాణ కార్మికుల పొట్టకొట్టింది. ఇసుక కొరతతో పనుల్లేకుండా చేసింది. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును రద్దు చేసింది. అందులో ఉన్న కోట్లాది రూపాయల నిధులను దారి మళ్లించింది. వేలాది మంది కార్మికులకు అన్యాయం చేసింది. ప్రమాదవశాత్తూ ఒక కార్మికుడు చనిపోతే వారికి అర్ధరూపాయి సాయం కూడా అందడం లేదు. ఎంతోమంది కార్మికులు పనుల్లేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. పిల్లల చదువులు, పెళ్లిళ్లు, వైద్య సహాయం కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. వారికి సంక్షేమ బోర్డు నుంచి సహాయం అందకుండా చేసింది ఈ ప్రభుత్వం. కొత్త ప్రభుత్వాలు భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలి. సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి. కార్మికుల గురించి ఆలోచన చేసే ప్రభుత్వాల పక్షానే కార్మికులు ఉంటారు.

జిల్లా ఓటర్లు 19.8 లక్షలు

- తుది జాబితా విడుదల తరువాత 37,601 మంది పెరుగుదల
- కొత్తగా ఓటు నమోదుకు ఈ నెల 14 వరకూ అవకాశం

నియోజకవర్గం	ఓటర్లు
భీమిలి	3,57,696
విశాఖ తూర్పు	2,87,476
విశాఖ దక్షిణ	2,13,464
విశాఖ ఉత్తరం	2,80,554
విశాఖ పశ్చిమ	2,09,955
గాజువాక	3,28,468
పెందుర్తి	3,03,581



విశాఖపట్నం, ఏప్రిల్ 1 (ఆంధ్రజ్యోతి):

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో విశాఖ జిల్లాలో ఓటర్లు భారీగా పెరిగారు. గత నెల 27వ తేదీ నాటికి జిల్లాలో ఓటర్ల సంఖ్య 19,80,194కు చేరింది. వీరిలో పురుషులు 9,77,028, స్త్రీలు 10,03,047, ఇతరులు 119 మంది ఉన్నారు. ఈ ఏడాది జనవరి 22న విడుదల చేసిన జాబితా ప్రకారం జిల్లాలో ఓటర్ల సంఖ్య 19,42,593. అయితే ఆ తరువాత గత నెల 27వ తేదీ వరకు జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో 37,601 మంది కొత్తగా ఓటు నమోదు చేయించుకున్నారు. అత్యధికంగా విశాఖ తూర్పు నియోజకవర్గంలో 9,953 మంది, తరువాత భీమిలిలో 6,234 మంది చేరారు. ఇంకా, విశాఖ ఉత్తరంలో ... మిగతా 6వ పేజీలో


నగరంలో తుపాకీ సంస్కృతి

వరుసగా పట్టుబడుతున్న రివాల్వర్లు
తాజాగా ఆరిలోవలో యువకుడి వద్ద లభ్యం
గోప్యత పాటిస్తున్న పోలీసులు - వార్త I పేజీలో

రంజాన్ వేళలు

ఇఫ్తార్ (మంగళ)	6.14
సహరి (బుధ)	4.34

కోల్‌కతా నైట్ రైడర్స్, ఢిల్లీ క్యాపిటల్స్ ఆటగాళ్ల సాధన


కేఎస్ భరత్


శ్రేయస్ అయ్యర్

విశాఖపట్నం (స్పోర్ట్సు), ఏప్రిల్ 1: నగరంలోని ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో బుధవారం జరగనున్న ఐపీఎల్ మ్యాచ్‌లో తలపడనున్న ఢిల్లీ క్యాపిటల్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ ఆటగాళ్లు సోమవారం సాయంత్రం ముమ్మర సాధన చేశారు. కోల్‌కతా నైట్ రైడర్స్ కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్‌తోపాటు లోకల్ బాయ్ కేఎస్ భరత్, రింకూ సింగ్, నితీష్ రాణా, రూథర్‌ఫోర్డు, గుర్బాజ్, మనీష్ పాండే, సాల్ట్, రఘువన్షీ, వెంకటేష్ అయ్యర్, రమణదీప్‌సింగ్, అనుకుల్ రాయ్, మిచెల్ స్టార్క్, సునీల్ నరైన్, హర్షిత్ రాణా, చమీర్‌లు బ్యాటింగ్, బౌలింగ్ సాధన చేశారు. ఆటగాళ్లకు కోచ్ చంద్రకాంత్ పండిట్ సూచనలు చేశాడు. ఇక సీఎస్‌కేపై సాధించిన విజయంతో ఉత్సాహంగా ఉన్న ఢిల్లీ క్యాపిటల్స్‌కు చెందిన ఆటగాళ్లు సిద్ధార్థ్ కౌల్, ఇషాంత్‌శర్మ, లలిత్ యాదవ్, సుమిత్‌కుమార్, ప్రవీణ్ దుబే, ఖలీల్ అహ్మద్, కులదీప్‌యాదవ్ తదితరులు సాధన చేశారు. కొందరు వీడీసీఏ-బీ గ్రౌండ్‌లో నెట్ ప్రాక్టీస్ చేయగా, మరికొందరు ప్రధాన గ్రౌండ్‌లో బ్యాటింగ్, బౌలింగ్ సాధన చేశారు.

జూన్ వరకూ ప్రత్యేక రైళ్లు

- జాబితాలో సికింద్రాబాద్, తిరుపతి, బెంగళూరు ఎక్స్‌ప్రెస్‌లు...

విశాఖపట్నం, ఏప్రిల్ 1: వేసవి రద్దీని దృష్టిలో పెట్టుకుని ప్రయాణికుల సౌకర్యార్థం ప్రస్తుతం నడుస్తున్న ప్రత్యేక రైళ్లను జూన్ నెలాఖరు వరకూ కొనసాగించాలని నిర్ణయించినట్టు సీనియర్ డీసీఎం ఏకే త్రిపాఠి తెలిపారు. ప్రతి సోమవారం విశాఖ నుంచి సికింద్రాబాద్ నడుస్తున్న ఎక్స్‌ప్రెస్ (08579)ను జూన్ 26వ తేదీ వరకు, తిరుగు ప్రయాణంలో ప్రతి మంగళవారం సికింద్రాబాద్ నుంచి విశాఖ వచ్చే ఎక్స్‌ప్రెస్ (08580)ను జూన్ 27వ తేదీ వరకు, ప్రతి సోమవారం విశాఖ నుంచి తిరుపతి వెళ్లే ఎక్స్‌ప్రెస్ (08583)ను జూన్ 24వ తేదీ వరకు, తిరుగు ప్రయాణంలో ప్రతి మంగళవారం తిరుపతి నుంచి విశాఖ వచ్చే ఎక్స్‌ప్రెస్ (08584)ను జూన్ 25వ తేదీ వరకు, ప్రతి ఆదివారం విశాఖ నుంచి బెంగళూరు వెళ్లే ఎక్స్‌ప్రెస్ (08543)ను జూన్ 30వ తేదీ వరకు, తిరుగు ప్రయాణంలో బెంగళూరు నుంచి విశాఖ వచ్చే ఎక్స్‌ప్రెస్ (08544)ను జూలై ఒకటి వరకు, ప్రతి మంగళవారం విశాఖ నుంచి కర్నూలు సిటీ వెళ్లే ఎక్స్‌ప్రెస్ (08585)ను జూన్ 25వ తేదీ వరకు, తిరుగు ప్రయాణంలో కర్నూలు సిటీ నుంచి విశాఖ వచ్చే ఎక్స్‌ప్రెస్ (08586)ను జూన్ 26వ తేదీ వరకు పొడిగిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు.

అదీప్‌రాజ్ అధికార దుర్వినియోగం

పార్కు స్థలంలో కల్యాణ మండప నిర్మాణం

- ఎన్నికల కోడ్ అమలులో ఉండగా దగ్గరుండి పర్యవేక్షణ
- ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే...
- 'స్పందన'లో ఫిర్యాదు చేసినా చర్యలు చేపట్టని అధికారులు

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

పెందుర్తి ఎమ్మెల్యే అదీప్‌రాజ్ ఎన్నికల సమయం అని కూడా చూడకుండా అడ్డగోలు వ్యవహారాలు నడుపుతున్నారు. ఒకవర్గం ఓట్ల కోసం ప్రభుత్వ భూమిలో కల్యాణ మంపడం నిర్మాణం చేపడుతున్నారు. దీనిని స్థానికులు ప్రశ్నించినా, లెక్క చేయకుండా దగ్గరుండి మరీ ఆదివారం శ్లాబ్ వేయించారు. ఎన్నికల సమయంలో ఇదేమి పని అంటూ అంతా ముక్కున వేలేసుకుంటున్నారు.


నిర్మాణ ప్రాంతంలో పెందుర్తి ఎమ్మెల్యే అదీప్‌రాజ్

పెందుర్తి సమీపాన చినముషిడివాడ పరిధిలో సర్వే నంబర్లు 101/పి, 102/పిలలో వుడా ఎల్‌పీ నంబరు 78/88తో పార్వతీనగర్ లేఅవుట్ వేసింది. అందులో 60 అడుగుల మాస్టర్ ప్లాన్ రహదారి కోసం భూమి కేటాయించింది. దాని పక్కనే సామాజిక అవసరాలకు పార్కుకు స్థలం విడిచిపెట్టింది. పార్వతీనగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆ ప్రాంతంలో రామాలయం నిర్మాణం చేపట్టినప్పుడు 60 అడుగుల రహదారిని కొంత ఆక్రమించారు. దీనిపై పలువురు ఫిర్యాదు చేయగా రెవెన్యూ అధికారులు వచ్చి ఆలయ ప్రహరీపై హద్దులు మార్కింగ్ చేశారు. రోడ్డు వేసినప్పుడు ఆ ప్రహరీ తొలగించాలని ఆదేశించారు. ఇదిలావుండగా కొద్ది రోజులుగా రామాలయాన్ని ఆనుకుని ఉన్న ... మిగతా 6వ పేజీలో

పంచాయతీల మెడపై ఈపీడీసీఎల్ కత్తి

APEPDCL



- విద్యుత్ బిల్లులు చెల్లించాల్సిందిగా ఒత్తిడి
- బకాయిల పేరిట గత మూడేళ్లుగా తీసుకున్న నిధులకు లెక్కలు చెప్పని సంస్థ
- సర్పంచుల అసంతృప్తి
- లెక్కలు తేల్చాల్సిందేనంటూ డిమాండ్
- పాత సొమ్ములు అడగొద్దు.... బకాయిలు చెల్లించండి
- పంచాయతీలపై ఈపీడీసీఎల్ ఒత్తిడి
- తీసుకున్న సొమ్ములకు దాటవేతపై సర్పంచ్‌లు అసంతృప్తి

విశాఖపట్నం, ఏప్రిల్ 1 (ఆంధ్రజ్యోతి):

విద్యుత్ బిల్లుల పేరిట గ్రామ పంచాయతీల నుంచి వరుసగా మూడేళ్లపాటు తీసుకున్న సొమ్ములకు లెక్క చెప్పని తూర్పు విద్యుత్ పంపిణీ సంస్థ (ఈపీడీసీఎల్)...మిగిలిన బకాయిలు చెల్లించాలని ఆదేశాలు జారీచేయడంపై సర్పంచులు మండిపడుతున్నారు. వినియోగించుకున్న విద్యుత్‌కు పైసాతో సహా చెల్లించేందుకు తమకెటువంటి ఇబ్బందిలేదని, అయితే గతంలో తీసుకున్న సొమ్ముకు లెక్కలు అడగొద్దని అనడం ఎంతవరకు సబబని ప్రశ్నిస్తున్నారు. పంచాయతీలు వాడే విద్యుత్‌కు సంబంధించి ఇంతవరకూ సరైన లెక్కలు లేకపోవడంపై సర్పంచులు, పంచాయతీ అధికారులు అసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు. అయితే విద్యుత్ అవసరం ఉన్న నేపథ్యంలో ఈపీడీసీఎల్‌తో ఘర్షణ వద్దని సర్పంచులకు పంచాయతీ అధికారులు సూచిస్తున్నారు. పంచాయతీ ఖాతాలకు కేంద్ర ప్రభుత్వం నుంచి నేరుగా వచ్చిన సొమ్ముల నుంచి పది శాతం విద్యుత్ బకాయిల కింద చెల్లించాలని సూచిస్తున్నారు. దీంతో జిల్లాలోని నాలుగు మండలాల పరిధిలోని 79 పంచాయతీల్లో సుమారు 60 పంచాయతీలు పది శాతం వంతున రూ.1.15 కోట్లు చెల్లించాయి. అయితే పంచాయతీలు చెల్లించాల్సిన బకాయిలపై కొంతమేర గందరగోళం ఉందని సర్పంచులు చెబుతున్నారు. ఆర్థిక సంవత్సరం మార్చి 31వ తేదీతో ముగియనున్నందున బకాయిలు చెల్లించాలని పంచాయతీలపై స్థానికంగా ఉన్న ఈపీడీసీఎల్ అధికారులు నెల రోజుల నుంచి ఒత్తిడి తీసుకువచ్చారు. ఈ మేరకు పంచాయతీల వారీగా నోటీసులు జారీచేశారు. జిల్లాలో 79 పంచాయతీల నుంచి ... మిగతా 6వ పేజీలో

వైభవంగా నూకాంబిక జాతర మహోత్సవాలు


అలంకరణలో అమ్మవారు

మురళీనగర్, ఏప్రిల్ 1 ; 49వ వార్డు బర్మాక్యాంపు శ్రీ నూకాంబికా అమ్మవారి దేవస్థానంలో కొత్త అమావాస్య జాతర మహోత్సవాలు కన్నుల పండువగా సాగుతున్నాయి. మూడోరోజైన సోమవారం అమ్మవారిని అత్యధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. మాలలు ధరించిన వారు కాలినడకన వచ్చి మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఉదయం ఆలయంలో పండితులు చిట్టిబాబు శర్మ కుంకుమార్చన తదితర పూజలు భక్తులతో నిర్వహించారు. ఆలయ ఈవో నగేశ్, గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు ఉత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

ఘనంగా వరప్రసాద్ జన్మదిన వేడుకలు


శుభాకాంక్షలు తెలియజేస్తున్న విష్ణుకుమార్‌రాజు

మాధవధార, ఏప్రిల్ 1 ; తెలుగుదేశం పార్టీ సీనియరు నాయకులు, 50వవార్డు పార్టీ అధ్యక్షులు సనపల.వరప్రసాద్ జన్మదిన వేడుకలు సోమవారం కార్యకర్తల మధ్య నిర్వహించారు. ఈ వేడుకల్లో ఉత్తర నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పెన్మెత్స. విష్ణుకుమార్‌రాజు అతిథిగా హాజరై వరప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలియజేసారు.తెలుగుయువత వార్డు యూత్ సెక్రటరీ మదన్, జనసేన నాయకులు బి.రఘు, వెంకటరావు తదితరులు ఉన్నారు.

ప్రత్యేక తనిఖీలు


డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు

సీతంపేట, ఏప్రిల్ 1: ఎన్నికల నేపథ్యంలో అక్రమ నగదు, గంజాయి , మ ద్యం అ క్రమ రవాణా నిరోధానికి సెబ్ అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ సుబ్బారావు ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. రైల్వేస్టేషన్, పార్శిల్ సర్వీసులు ఇతర ప్రాంతాల్లో డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేపట్టారు. సెబ్ పోలీసు ఇన్‌స్పెక్టర్ రాజుల నాయుడు, ఎస్‌ఐ ఎస్.ముసలనాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా..

» 'దక్షిణం' కూటమి అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్

అక్కయ్యపాలెం, ఏప్రిల్ 1: దక్షిణ నియోజకవర్గాన్ని ఆదర్శంగా నిలపడమే తన లక్ష్యమని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. సోమవారం విశాఖ పార్లమెంట్ అభ్యర్థి శ్రీభరత్‌తో కలిసి వంశీకృష్ణ శ్రీనివాస్ రైల్వే న్యూకాలనీ లక్ష్మీగణేష్ ఆలయం వద్ద నుంచి ప్రచారం ప్రారంభించారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు, దక్షిణ నియోజకవర్గ ఇన్‌చార్జి గండి బాబ్జీ ఈ ప్రచారంలో పాల్గొని గ్లాస్ గుర్తుకు ఓటు వేయమని అభ్యర్థించారు. రైల్వే న్యూ కాలనీ నుంచి దొండపర్తి వరకు ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో టీడీపీ ఆర్గనైజింగ్ కార్యదర్శి అక్కిరెడ్డి జగదీష్, వార్డు అధ్యక్షుడు కన్నం వెంకటరమణారావు, ఎంఎల్ఎన్ రావు, ఉత్తర నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షులు పిలక శ్రీదేవి, కుప్పిలి కుంతిదేవి, గట్టు సీత తదితరులుపాల్గొన్నారు.


ప్రచారంలో పాల్గొన్న శ్రీభరత్, వంశీకృష్ణ శ్రీనివాస్

దివ్యాంగులకు రాజకీయ ప్రాధాన్యం కల్పించాలి

- సదస్సులో వక్తలు


మాట్లాడుతున్న అసిస్టెంట్ డైరెక్టర్ మాధవి

డాబాగార్డెన్స్, ఏప్రిల్ 1: దివ్యాంగుల హక్కుల్లో దేశం గణనీయమైన ప్రగతిని సాధిస్తున్నా, రాజకీయంగా వారికి ప్రాధాన్యం కల్పించడంలో వెనుకపడినట్టు పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. సోమవారం డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో వికలాంగుల నెట్‌వర్క్ అండ్ పూర్ణమిదం సంయుక్త ఆధ్వర్యంలో నేషనల్ సెంటర్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ ఫర్ డిసెబుల్డ్ పీపుల్ సౌజన్యంతో దక్షిణ భారత ప్రాంతీయ సదస్సు 'రాజకీయ క్షేత్రంలో దివ్యాంగుల పాత్ర' అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ దేశంలో కోటికి మందికిపైగా జనాభా ఉన్న దివ్యాంగుల అభివృద్ధి కోసం సమగ్రమైన మేనిఫెస్టోను దాదాపు 15 వేల మంది వ్యక్తుల సలహాలతో రూపొందించామని, ఇది సక్రమంగా అమలుకు రాజకీ యపార్టీలు ముందుకు రావాలని వక్తలు డిమాండ్ చేశారు. సదస్సులో న్యూఢిల్లీకి చెందిన ఎన్‌సీపీఈడీపీ ప్రతినిధి అక్షయ్, జాతీయ వికలాంగుల నెట్‌వర్క్ తెలుగు రాష్ట్రాల ఇన్‌చార్జి నల్గొండ శ్రీనివాసులు, అసిస్టెంట్ డైరెక్టర్ మాధవి, ప్రతినిధులు ఇనుముల సతీశ్, ఏపీ ఇన్‌చార్జి జీలకర్ర రమణ, పూర్ణమిదం వ్యవస్థాపకురాలు కావ్య పూర్ణిమ, వైజాగ్ వలంటీర్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.సతీష్ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

విశాఖలో శాంతి భద్రతలకు విఘాతం జగన్ చలువే

టీడీపీ జిల్లా అధ్యక్షుడు గండిబాబ్జీ

మహరాణిపేట, ఏప్రిల్ 1: విశాఖలో శాంతి భద్రతల విఘాతం కలగటానికి జగనే కారణమని టీడీపీ జిల్లా అధ్యక్షుడు గండిబాబ్జీ ఒక ప్రకటనలో ఆరోపించారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత విశాఖ గంజాయి, డ్రగ్స్ కు అడ్డాగా మారిందన్నారు. నేడు గన్స్, కత్తులతో కొట్లాటలు జరగుతున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. ఇలా నగరంలో శాంతి భద్రతలు లేకుండా పోయాయన్నారు. విశాఖకు చెడ్డ పేరు తీసుకు వచ్చిన ఘనత జగన్ కే చెందుతుందని ఆయన ఎద్దేవా చేశారు.

13 మంది వలంటీర్లు రాజీనామా

పెందుర్తి, ఏప్రిల్ 1: మండలంలోని గొరపల్లి సచివాలయ పరిధిలోని 13 మంది వలంటీర్లు రాజీనామా చేసినట్టు ఎంపీడీపీ రవికుమార్ సోమవారం తెలిపారు. ఆ సచివాలయ పరిధిలోని కార్యదర్శికి ఈ రాజీనామా లేఖలను అందజేశారన్నారు. వీటిని ఆమోదించామన్నారు.

పూర్ణామార్కెట్‌లో ఆశీలు వివాదం

గడువు ముగిసినా కాంట్రాక్టర్ సిబ్బంది వసూళ్లు


మినీ వ్యాన్ డ్రైవర్‌నుంచి ఆశీలు వసూలు చేస్తున్న సిబ్బంది

పూర్ణామార్కెట్, ఏప్రిల్ 1: పూర్ణామార్కెట్ ఆశీలు వసూలు వ్యవహారం మరోమారు వివాదాస్పదంగా మారింది. ఈమార్కెట్‌లో ఆశీలు కాంట్రాక్టర్ గడువు మార్చి 31 తేదీతో ముగిసింది. ఏప్రిల్ ఒకటి నుంచి జీవీఎంసీ రెవెన్యూ పరిధిలో ఆశీలు వసూలు చేయాల్సి ఉంది. కాంట్రాక్టర్ ఇవేవీ పట్టించుకోకుండా సోమవారం పార్కింగ్ స్థలంలో వాహనాలతో పాటు సరుకులోడుతో వచ్చే మినీ వ్యాన్లనుంచి సిబ్బందితో వసూళ్లకు పాల్పడ్డారు. సరుకులోడుతో వచ్చిన మినీవ్యాన్ డ్రైవర్ రమణ అనే వ్యక్తినుంచి అదనపు సొమ్ము డిమాండ్ చేశారు. సాధారణంగా పార్కింగ్ స్థలంలో రూ.10 నుండి 15 రూ. వరకు వసూలు చేయాల్సి ఉండగా, రూ. 50 చేసినట్టు మినీ వ్యాన్ డ్రైవర్ రమణ వాపోయారు. దీనికితోడు దౌర్జాన్యానికి పాల్పడినట్టు వెల్లడించారు.తక్షణం జీవీఎంసీ సిబ్బందికి ఆశీలు వసూలు బాధ్యతలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

సీఎం జగన్‌కు ఐదేళ్ల తర్వాత జనం గుర్తొచ్చారు'

సీతంపేట, ఏప్రిల్ 1: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఐదేళ్లు తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చుని ఇప్పుడు జనాలను చూస్తుంటే కొత్తగా కనిపిస్తున్నట్టుందని జనసేన పార్టీ కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ విమర్శించారు. ఎన్నికల కమిషన్ వలంటీర్లు ఈనెల సామాజిక పింఛన్లు పంపిణీ చేయరాదని ఆదేశించిదని, దీనిని జనసేన, టీడీపీ, బీజేపీ కూటమి నేతలు లబ్ధిదారులకు అన్యాయం చేస్తున్నట్టు వైసీపీ నేతలు మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. పౌరగ్రంథాలయంలో సోమవారం ఆయన విలేకరులతతో ఆయన మాట్లాడారు. ఖజానాలో డబ్బులు ఖాళీ అయి, పెన్షన్ చెల్లింపులు నాలుగు రోజులు వెనక్కి నెట్టారన్నారు.ఈ పెన్షన్ సొమ్ముతోపాటు వైసీపీ శ్రేణులతో నగదు పంచిపెట్టాలని దురాలోచన చేసిందన్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత విశాఖ క్రికెట్‌లో అనేక దారుణాలు చోటుచేసుకుంటున్నాయన్నారు.

'పశ్చిమ'లో 222 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు


పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న ఆర్డీవో, సీఐ

జ్ఞానాపురం, ఏప్రిల్ 1: సార్వత్రిక ఎన్నికలకు పశ్చిమనియోజకవర్గ పరిధిలో 222 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆర్డీవో, పశ్చిమ రిటర్నింగ్ ఆఫీసర్ డి.హుస్సేన్ సాహెబ్ అన్నారు. సోమవారం జ్ఞానాపురంలోని పశ్చిమ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మే 13వ తేదీన జరిగే 222 పోలింగ్ కేంద్రాల్లో 69లను సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించామన్నారు. ఇప్పటి వరకు 11 మంది నుంచి 15,39,400 లక్షల నగదు సీజ్ చేసినట్టు చెప్పారు. వీటితో పాటు 110 కేజీల గంజాయి, 25 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని 9మందిపై కేసులు నమోదు చేశామన్నారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన 7గురుపై కేసులు నమోదుచేశామన్నారు. ఎక్కువ శాతం మంది ఓటు వినియోగించుకునేలా వారిలో చైతన్యం తెచ్చేందుకు స్వీప్ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. ఏదైనా ఫిర్యాదు చేయాలనుకునే ఓటర్లు ఆర్.ఓ కార్యాలయంలో 0891- 2944955 నంబరుతో కంట్రోల్ రూం ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికలు ప్రశాంతగా, పారదర్శకంగా జరిగేందుకు రాజకీయ పార్టీలు, అభ్యర్థులు సహకరించాలని కోరారు. అనంతరం సీఐతోకలసి ఆయన సమస్యాత్మక పోలింగ్ కేం ద్రాలను తనిఖీ చేశారు.

ట్రాఫిక్ మేనేజర్‌కు ఘన సత్కారం..


ట్రాఫిక్ మేనేజర్ రత్నశేఖరరావును సత్కరిస్తున్న పోర్టు చైర్మన్ అంగముత్తు

డాబాగార్డెన్స్, ఏప్రిల్ 1: సరకు రవాణాలో విశాఖపట్నం పోర్టు నూతన రికార్డులను నెలకొల్పి చరిత్ర పుటల్లో తన పేరును పునర్లిఖించిందని పోర్టు కార్యదర్శి టి.వేణుగోపాల్ అన్నారు. ఈ ఘనత సాధించడంలో కృషి చేసిన పోర్టు ట్రాఫిక్ మేనేజర్ బి.రత్నశేఖరరావు బదిలీ కావడంతో ఆయనను పోర్టు చైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోర్టు చీఫ్ విజిలెన్స్ అధికారి పీఎస్ఎల్ స్వామి, పోర్టు విభాగాధిపతులు పాల్గొన్నారు.

విశాఖ 'ఉక్కు'ను దోచుకునేందుకు ప్రయత్నాలు

ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ.పాల్

విజయవాడ (ధర్నాచౌక్), ఏప్రిల్ 1: విశాఖ ఉక్కు కర్మాగారాన్ని దోచుకోవడానికి ప్రయత్నిస్తున్నారని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కె.ఎ.పాల్ ఆరోపించారు. గాంధీనగర్‌లోని ఓ ప్రముఖ హోటల్‌లో సోమవారం ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడారు. రాష్ట్ర మంత్రి బొత్స సత్యనారాయణకు సిగ్గులేదన్నారు. పనికిమాలిన అతనికి వైసీపీ ప్రభుత్వం మంత్రి పదవి ఇచ్చిందన్నారు. గంగవరం పోర్టును వైసీపీ ప్రభుత్వం అమ్మడం లేదా అని ప్రశ్నించారు. గత మూడేళ్లుగా విశాఖస్టీల్‌ను అమ్మకుండా తాను అడ్డుపడుతున్నట్టు చెప్పారు. స్టీల్‌ప్లాంట్ అమ్మకుండా నేనే ఆపానని పవన్ కల్యాణ్ ప్రగల్భాలు పలుకుతున్నారని విమర్శించారు. దేశాన్ని, రాష్ట్రాన్ని కాపాడేది తమ పార్టీ మాత్రమేనన్నారు. విశాఖ నుంచి తనను పార్లమెంట్ సభ్యుడిగా గెలిపించాని కోరారు.

విద్యార్థులకు ఆర్థిక సాయం

సీతమ్మధార, ఏప్రిల్ 1: వెనుకబడిన కుటుంబాలకు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులకు రూ.10 వేలు చొప్పున 130 మంది విద్యార్థులకు మద్దిలపాలెం, చైతన్యనగర్ కాకతీయ కల్చరల్ అసోసియేషన్ ఆర్థిక సహాయం అందచేసింది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు కె.రాంబాబు విద్యార్థులకు స్కాలర్ సిప్ చెక్కులను అందచేశారు. నగరంలోని వివిధ పాఠశాలలు, కళాశాలల్లో 9వ తరగతి నుంచి డిగ్రీ వరకు చదువుతున్న విద్యార్థులకు ఎంపిక చేసి స్కాలర్‌షిప్‌ను అందచేశారు. సొసైటీ కార్యదర్శి ఆర్.వెంకటేశ్వరరావు, కోశాధికారి ఎ.కృష్ణ బాలాజీ, ఉపాధ్యక్షులు డి.బాబూరావు, జి.సాంబశివరావు, పూర్వ అధ్యక్షులు ఎం.వెంకటరావు, సభ్యులు పాల్గొన్నారు.

కళాకారుల క్రికెట్ టోర్నీ విజేత డాల్ఫిన్ డ్యాన్స్


ట్రోఫీతో విజేతగా నిలిచిన డాల్ఫిన్ జట్టు

విశాఖపట్నం (స్పోర్ట్సు), ఏప్రిల్ 1: వాల్తేరు రైల్వే స్టేడియంలో జరిగిన కళాకారుల క్రికెట్ టోర్నీలో డాల్ఫిన్ డ్యాన్స్ చాంపియన్ ట్రోఫీని కైవసం చేసుకోగా, సింహగిరి ఎలెవెన్ రన్నరప్‌గా నిలిచింది. మహిళల విభాగంలో శివ జ్యోతి ఎలెవెన్, సంధ్యా ప్రియదర్శిని ఎలెవెన్ జట్లు విన్నర్, రన్నరప్‌గా నిలిచాయి. సోమవారం జరిగిన టోర్నీ ముగింపు కార్యక్రమానికి ప్రముఖ సినీ నిర్మాత కంచర్ల అచ్యుతరావు, పైడా విద్యా సంస్థల అధినేత పైడా కృష్ణప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరై విజేతలకు ట్రోఫీలు అందజేసి అభినందించారు. విశాఖ కళాకారుల సంక్షేమ సంఘం ప్రతినిధులు, నిర్వాహకులు గణేష్, కే.జనార్దన్, ఆర్.యాదకుమార్, తిరుమలరావు పాల్గొన్నారు.

టీడీపీ 51వ వార్డు అధ్యక్షునిగా కీర్తి నియామకం

మాధవధార, ఏప్రిల్ 1 ; మాదవధార టీడీపీ 51వ వార్డు నూతన అధ్యక్షునిగా సనపల.కీర్తి నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ జిల్లా అధ్యక్షుడు గండి.బాబ్జీ నుంచి ఉత్తర్వులు అందుకున్నారు. మాధవధార పూర్వ వార్డు 39వ వార్డు కార్పొరేటర్‌గా కీర్తి తండ్రి సనపల.సీతారామాంజనేయులు టీడీపీనుంచి మూడుసార్లు గెలుపొంది హ్యాట్రిక్ కార్పొరేటర్‌గా పనిచేశారు. తనకు వార్డు అధ్యక్షునిగా బాధ్యతలు అప్పగించిన పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

టీడీపీపై వైసీపీ విషప్రచారం

» సోషల్ మీడియా వేదికగా వలంటీర్లకు వైసీపీ నాయకుల మెసేజ్‌లు
» ఫించన్ల పంపిణీ టీడీపీ కారణంగానే ఆగిందని ఇంటింటికీ వెళ్లి చెప్పాలని వలంటీర్లపై ఒత్తిడి

రోలుగుంట, ఏప్రిల్ 1: ఎన్నికల వేళ అధికార వైసీపీ దుష్ప్రచారానికి పాల్పడుతున్నది. ఫించన్ల పంపిణీకి వలంటీర్లను దూరంగా ఉంచాలన్న ఎన్నికల కమిషన్ ఆదేశాలను అధికార పార్టీ తనకు అనుకూలంగా మార్చుకుంది. వాట్సాప్ గ్రూపుల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నది. "వలంటీర్లకు ముఖ్యగమనిక. టీడీపీ నాయకుల ఎన్నికల కమిషన్‌కు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మన ద్వారా ఇంటింటికీ అందజేసే పెన్షన్లు నిలిపివేశారు. మన అవ్వ, తాతలకు బాధ్యతగా ఇచ్చే పెన్షన్ కార్యక్రమాన్ని ఆపింది టీడీపీయేనని ప్రతీ గడపకు వెళ్లి చెప్పండి. రెండు నెలల్లో జగనన్న ప్రభుత్వం మళ్లీ వస్తుంది. ప్రతీ నెల పింఛన్ ఇస్తాం అని చెప్పాలని మనవి" అంటూ రోలుగుంట మండలంలోని వలంటీర్ల వాట్సాప్ గ్రూపుల్లో, వైసీపీ సోషల్ మీడియా గ్రూపుల్లో ప్రచారం చేస్తున్నారు. కాగా ఫించన్లను వలంటీర్లతో పంపిణీ చేయించొద్దంటూ టీడీపీయే ఇలా చేసిందని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ ఆదివారం రోలుగుంటలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కూడా ఆరోపించారు.



వాట్సాప్ మెసెజ్

చేపల మార్కెట్‌లో బినామీలపై విచారణ

ముగ్గురితో కమిటీ వేసిన వీఎంఆర్‌డీఏ

విశాఖపట్నం, ఏప్రిల్ 1 (ఆంధ్రజ్యోతి): నగరంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపాన వీఎంఆర్‌డీఏ నిర్మించిన చేపల మార్కెట్‌లో బినామీలపై ఫిర్యాదులు అధికం కావడంతో విచారణకు కమిటీని నియమించారు. ఇక్కడ మార్కెట్ బయట ఎండు చేపల ఉత్పత్తులు విక్రయించుకోవడానికి 11 మందికి దుకాణాలు కేటాయించారు. వాటిలో 80 శాతం అక్కడి సంఘం ప్రతినిధుల చేతుల్లోనే ఉన్నాయి. వాటిని వారు అధిక రేట్లకు అద్దెకు ఇచ్చుకొని లాభపడుతన్నారు. దీనిపై ఫిర్యాదులు అందడంతో మూడు నెలల క్రితం 'ఫిష్ మార్కెట్‌లో బినామీ దందా' శీర్షికతో 'ఆంధ్రజ్యోతి' కథనం ప్రచురించింది. దీనిని జత చేస్తూ ఫిషర్‌మెన్ యూత్ అసోసియేషన్ 'స్పందన'లో కలెక్టర్‌కు గత ఫిబ్రవరిలో ఫిర్యాదు చేసింది. అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంతో మరో ఇద్దరు తాజాగా ఫిర్యాదు చేశారు. ఒకే అంశంపై ఫిర్యాదులు అధికం కావడంతో వీఎంఆర్‌డీఏ సెక్రటరీ కీర్తి దీనిపై విచారణకు ఆదేశించారు. ముగ్గురు ఉద్యోగులతో కమిటీని నియమించారు. చేపల మార్కెట్‌లో ఎవరికి దుకాణాలు కేటాయించారు?, వాటిలో ఎవరు ఉంటున్నారు?, అక్కడ చెల్లిస్తున్న అద్దె ఎంత? జమ అవుతున్నది ఎంత? తదితర వివరాలతో 15 రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. బినామీలను తొలగించి, పేద మత్స్యకార మహిళలకు అక్కడ అవకాశం ఇవ్వాలని యూత్ అసోసియేషన్ డిమాండ్ చేస్తోంది.


చేపల మార్కెట్

గ్రీన్ ఛానల్ ద్వారా గుండె తరలింపు


తిరుపతికి గుండెను తరలిస్తున్న దృశ్యం

గోపాలపట్నం, ఏప్రిల్ 1: బ్రెయిన్‌డెడ్‌కు గురైన వ్యక్తి గుండెను గ్రీన్ ఛానల్ ద్వారా తిరుపతికి తరలించారు. నగరంలోని షీలానగర్‌లోని కిమ్స్ ఐకాన్ ఆస్పత్రిలో సంబంధిత బ్రెయిన్‌డెడ్ అయిన వ్యక్తి గుండెను గ్రీన్ ఛానల్ ద్వారా సోమవారం రాత్రి 10.30 గంటలకు విశాఖ విమానాశ్రయానికి తీసుకువచ్చారు. ఇక్కడ నుంచి ప్రత్యేక విమానంలో తిరుపతిలోని పద్మావతి హృదయాలయ ఆస్పత్రికి వైద్య బృందం ఆధ్వర్యంలో తరలించింది.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

సీతమ్మధార, ఏప్రిల్ 1: ఆశీల్‌మెట్ట విద్యుత్ సెక్షన్ ఆఫీస్ పరిధిలో నిర్వహణ పనులు చేపట్టనున్నందున మంగళవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు ఈపీడీసీఎల్ జోన్ 1 ఈఈ బి.సింహాచలం నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. గురుద్వారా ప్రాంతం, సీతంపేట ప్రాంతం, జీవీకే ప్లాజా, రామా ఆసుపత్రి ప్రాంతం, సీతంపేట మెయిన్ రోడ్డు, దుర్గాగణపతి ఆలయం ప్రాంతాల వినియోగదారులు సహకరించాలని కోరారు.

హెచ్‌బీ కాలనీ ఫీడర్ పరిధిలో....

హెచ్‌బీ కాలనీ ఫీడర్ పరిధిలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు. హెచ్‌బీ కాలనీ, చాకలిపేట, సైల్ క్వార్టర్స్ ప్రాంతం, ఆదర్శనగర్, సింహద్రిపురం, వుడా అపార్ట్‌మెంట్స్, ఎల్ఐసీ ఆఫీస్ ప్రాంతం, ఒల్డ్ ఏసీబీ ఆఫీస్ ప్రాంతం, డాక్టర్స్ కాలనీ, పోస్టు ఆఫీస్ ప్రాంతం, హెచ్‌బీ కాలనీ లాస్ట్ బస్సు స్టాప్, కేఆర్ఎం కాలనీ, భానునగర్, డ్రెజింగ్ కార్పొరేషన్, సీఎంఆర్ హౌస్ ప్రాంతం, దుర్గానగర్, లక్ష్మీనారాయణ నగర్, సంజయ్ గాంధీ కాలనీ, పాత వెంకోజీపాలెం, కృష్ణ కాలేజీ రోడ్డు, న్యూ వెంకోజిపాలెం, ఎంవీపీ అపార్ట్‌మెంట్స్, జేఆర్ నగర్, యల్లమాంబ టెంపుల్, భూలోకమాత ఆలయం ప్రాంతాల్లో వినియోగదారులు గమనించాలని ఈఈ కోరారు.

అర్ధాకలితో నిర్మాణ రంగ కార్మికులు

... 5వ పేజీ తరువాయి

వందలాది మంది కార్మికులు అర్ధాకలితో గడపాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఉత్తరాంధ్రలోని అనేక ప్రాంతాల నుంచి నగరానికి వలస వచ్చిన కార్మికుల్లో ఎంతోమంది ఇక్కడ పనుల్లేక సొంత గ్రామాలకు తిరిగి వెళ్లి వ్యవసాయ కూలీలుగా జీవనం సాగిస్తున్నారు. ఇప్పటికీ ఇక్కడ పరిస్థితులు సర్దుకోకపోవడంతో చాలామంది గ్రామాల్లోనే ఉండిపోయారు.

సంక్షేమ బోర్డు రద్దుతో ఇబ్బందులు

భవన నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికుల సంక్షేమ కోసం గతంలో సంక్షేమ బోర్డును ఏర్పాటుచేశారు. పది లక్షల రూపాయల కంటే ఎక్కువ వ్యయంతో నిర్మించే భవనాల నుంచి వసూలుచేసే ఒక శాతం సెస్ ఈ సంక్షేమ నిధికి వెళుతుంది. వైసీపీ సర్కారు అధికారంలోకి వచ్చేంత వరకు ఈ సంక్షేమ బోర్డులో సుమారు రూ.1,600 కోట్లు ఉంది. రూ.110 చెల్లించి సభ్యత్వం తీసుకున్న కార్మికులకు సంక్షే బోర్డు నుంచి ఆర్థిక సహాయాన్ని చేస్తుండేవారు. ప్రమాదవశాత్తూ చనిపోతే రూ.5 లక్షలు, సాధారణ మరణం అయితే రూ.2 లక్షలు, వివాహాలు, చదువులకు, ఇతర అవసరాలకు ఆర్థిక సహాయాన్ని సంక్షేమ బోర్డులోని నిధులు నుంచి చేస్తుండేవారు. అయితే, వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్దిరోజుల్లోనే ఈ సంక్షేమ బోర్డును రద్దు చేయడంతోపాటు అందులోని నిధులను ఇతర శాఖలకు బదలాయించింది. దీనిపై కార్మికుల పోరాటం సాగించినా ఫలితం లేకుండా పోయింది. పెళ్లిళ్లు, ప్రమాదాలు, ఇతర అవసరాల కోసం సాయం కావాలంటూ వందలాది మంది చేసుకున్న దరఖాస్తులను పక్కనపడేసింది. అలాగే, ఈ బోర్డులోని నిధులు నుంచి వేసవి కాలంలో భవన నిర్మాణ రంగ కార్మికులు పనిచేసే ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటుచేయాలి. ఇతర రాష్ట్రాల్లో భవన నిర్మాణ రంగ కార్మికులకు పెన్షన్ అందిస్తున్నారు. ఇక్కడ అటువంటి పరిస్థితి లేదు.

వేలాది మంది భవన నిర్మాణ కార్మికులు

ఉమ్మడి విశాఖ జిల్లాలో భవన నిర్మాణ రంగ కార్మికులు సుమారు 1.5 లక్షల మంది ఉంటారు. నగర పరిధిలోనే లక్ష మంది ఉంటారు. వీరంతా ఉమ్మడి ఉత్తరాంధ్ర జిల్లాల్లోని అనేక ప్రాంతాల నుంచి వలస వచ్చారు. ఎక్కువగా ఇసుకతోట,మద్దిలపాలెం, వెంకోజీపాలెం, ఆరిలోవ, సీతంపేట, ఎన్ఏడీ, గోపాలపట్నం తదితర ప్రాంతాల్లో నివాసం ఉంటున్నారు. భవన నిర్మాణ రంగంలో పనిచేసే వారిలో తాపీ మేస్త్రీ, మట్టి కార్మికుడు, రాడ్ బెండింగ్, పరంజీ మేస్త్రీ, ప్లంబర్, కార్పెంటర్, మార్బుల్స్, తదితర పనులు చేసే వాళ్లు ఉంటారు. వీరికి రోజువారీ మహిళలకు రూ.400 నుంచి 600, పురుషులకు రూ.600 నుంచి రూ.800 వరకు చెల్లిస్తుంటారు. అయితే, ప్రస్తుతం నెలలో పది రోజులు పని దొరకడం కూడా కష్టంగా ఉంటోందని చెబుతున్నారు.

జిల్లా ఓటర్లు 19.8 లక్షలు

... 5వ పేజీ తరువాయి

5,794 మంది, గాజు వాకలో 4,793, పెందుర్తిలో 4,478, దక్షిణంలో 3,333, పశ్చిమలో 3,012 మంది కొత్తగా చేరారు. ఎన్నికల నోటి ఫికేషన్ విడుదల (ఈనెల 18న ఎన్నికల నోటిఫికేషన్ విడుదలచేస్తారు)కు నాలుగు రోజుల ముందు వరకూ అంటే ఈనెల 14వ తేదీ వరకూ కొత్త ఓటర్లు తమ పేరు నమోదుకు దరఖాస్తు చేసుకోవచ్చు. దీంతో ఓటర్ల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.

అదీప్‌రాజ్ అధికార దుర్వినియోగం

... 5వ పేజీ తరువాయి

పార్కు స్థలంలో కల్యాణ మండపం నిర్మాణం పనులు చేపడుతున్నారు. పార్కు స్థలంలో నిర్మాణం ఎలా చేపడతారంటూ చాలామంది అభ్యంతరం వ్యక్తంచేశారు. ఒక వర్గం ఎమ్మెల్యే అదీప్‌రాజ్‌ని ఆశ్రయించింది. ఎన్నికల్లో తనకు అండగా ఉంటే ఆ పనిచేసి పెడతానని, తానే కల్యాణ మండపం నిర్మిస్తానని వారికి ఆయన హామీ ఇచ్చారు. అన్నదే తడవుగా పునాదులు తీసి పనులు ప్రారంభించారు. గత రెండు నెలలుగా ఈ వ్యవహారం నడుస్తుండడంతో మార్చి 4వ తేదీన కొందరు స్పందనలో ఫిర్యాదు చేశారు. ఎటువంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ స్థలంలో నాలుగు అంతస్థుల కల్యాణ మండపం నిర్మిస్తున్నారంటూ అధికారులకు తెలియజేశారు. జీవీఎంసీ టౌన్‌ప్లానింగ్ విభాగానికి ఈ సమస్య పరిష్కరించాలని రిఫర్ చేశారు. మార్చి 19వ తేదీలోగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అధికారులు వచ్చి పార్కు స్థలంలో పనులు చేపట్టకూడదని స్పష్టంచేశారు. అయితే దీని వెనుక ఎమ్మెల్యే అదీప్ రాజ్ ఉండడంతో అధికారులు నిర్మాణం జోలికి పోలేదు. ఈ నెల 4వ తేదీ వస్తే ఫిర్యాదు చేసి నెల రోజులు అవుతుంది. ఎటువంటి చర్యలు చేపట్టలేదు. ఇదిలావుండగా ఆదివారం (మార్చి 31వ తేదీ) ఎమ్మెల్యే అదీప్ రాజ్ అక్కడికి వచ్చి దగ్గరుండి శ్లాబ్ వేయించారు. సుమారు 45 నిమిషాలు ఆయన అక్కడే ఉన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో చిన్న సమావేశం ఏర్పాటుచేయగా, అధికారులు ఏమీ చేయలేరని, తాను అంతా చూసుకుంటానని వారికి భరోసా ఇచ్చారు. అనుమతులు లేకుండా నిర్మాణం చేపట్టడం, పైగా పార్కుకు కేటాయించిన స్థలాన్ని దుర్వినియోగం చేయడం ఎమ్మెల్యే స్థాయి నాయకుడికి తగునా?...అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఎన్నికల సమయంలో ఇలాంటి వ్యవహారం.. ఓటర్లను లోబరుచుకోవడం కిందకే వస్తుందని, ఆ కోణంలో దీనిపై విచారణ చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

పంచాయతీల మెడపై ఈపీడీసీఎల్ కత్తి

... 5వ పేజీ తరువాయి

రూ.7.78 కోట్లు రావలసి వున్నట్టు పంచాయతీరాజ్ కమిషనరేట్‌కు ఈపీడీసీఎల్ నివేదిక ఇచ్చింది. కానీ, రూ.4.16 కోట్లు మాత్రమే బకాయి ఉన్నట్టు జిల్లా పంచాయతీ అధికారులు లెక్కలు చూపిస్తున్నారు. ఈ రెండింటిపై స్పష్టత ఇవ్వాలని ఈపీడీసీఎల్‌ను జిల్లా పంచాయతీ అధికారులు కోరారు. ప్రతి పంచాయతీలో వీధి దీపాలు, తాగునీటి మోటార్లకు వేర్వేరుగా విద్యుత్ మీటర్లు ఉండాలని, అయితే చాలాచోట్ల ఒకటే మీటరు ఉండడంతో స్లాబ్ మారి ఎక్కువ బిల్లులు వస్తున్నాయని సర్పంచులు చాలాకాలం నుంచి చెబుతున్నారు. దీనికితోడు 2021లో సర్పంచులుగా బాధ్యతలు తీసకున్న వెంటనే 2019-20లో కేంద్రం నుంచి వచ్చిన 14వ ఆర్థిక సంవత్సరం బకాయిలు, 2020-21, 2021-22లో 15వ ఆర్థిక సంఘం నిధులను...విద్యుత్ బకాయిల కింద వైసీపీ ప్రభుత్వం తీసేసుకుంది. పంచాయతీల నుంచి తీసుకున్న సొమ్ములు ఎంత?, వాటిలో విద్యుత్ బకాయిల కింద ఎంత చెల్లించారు?...అనేది అటు ప్రభుత్వం గానీ ఇటు ఈపీడీసీఎల్ గానీ ఇంతవరకూ లెక్కలు చెప్పలేదని సర్పంచులు చెబుతున్నారు. ఆ విషయం తేల్చకుండా ఇప్పుడు బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేయడం ఏమిటని నిలదీస్తున్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో సమస్యను వినేందుకు ఉన్నతాధికారులు ముందుకు రావడం లేదంటున్నారు. బకాయిలు చెల్లించాలని ఈపీడీసీఎల్ అధికారులు ఒత్తిడి తేవడం, అందుకు పంచాయతీ అధికారులు వంత పాడడంపై సర్పంచులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఎంతసేపు బకాయిలు చెల్లించాలని అడుగుతున్న అధికారులు, గతంలో తీసుకున్న సొమ్ముకు లెక్కలు చెప్పకపోవడంలో అంతర్యమేమిటని ప్రశ్నిస్తున్నారు. దీనిపై త్వరలో సర్పంచులతో సమావేశం నిర్వహిస్తామని ఆనందపురం మండలంలో పలువురు సర్పంచులు చెబుతున్నారు.



ఉభయ దేవేరులతో పూజలందుకున్న వేంకటేశ్వరస్వామి

శ్రీవారి ఆలయంలో వైభవంగా ధ్వజస్తంభ పునఃప్రతిష్ట

కూర్మన్నపాలెం, ఏప్రిల్ 1: జీవీఎంసీ 87వ వార్డు పరిధి రాజులపాలెం శ్రీవారి ఆలయ ప్రాంగణంలో ధ్వజస్తంభ పునఃప్రతిష్ట, యాగశాల, భగవత్ రామానుజా చార్యులు, ఆళ్వారుల విగ్రహాల ప్రతిష్ఠ మహోత్సవాలను సోమవారం ప్రారంభించారు. ఇందులో భాగంగా కోగంటి శ్రీనివాసాచార్యుల పర్యవేక్షణలో విష్ణు సహస్రనామ పారాయణం, పెరుమాళ్ల అనుజ్ఞ, సభా ప్రార్థన, వేదస్వస్తి, విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, రక్షసూత్రధారణ, తదితర పూజాది కార్యక్రమాలను నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు, అభిషేకాలు చేశారు. ఈ ఉత్సవాలు ఈ నెల ఐదో తేదీ వరకు నిర్వహిస్తామని ఆలయ కమిటీ ప్రతినిధులు పేర్కొన్నారు.

స్టీల్‌ప్లాంట్‌లో బయోమెట్రిక్ అమలు

ఉక్కుటౌన్‌షిప్, ఏప్రిల్ 1: స్టీల్‌ప్లాంట్‌లో బయోమెట్రిక్ హాజరు సోమవారం నుంచి అమలు జరుగుతుంది. బయోమెట్రిక్ హాజరు కోసం ఇప్పటికే పలు విభాగాల్లో మిషన్‌లను ఏర్పాటు చేయడం, కాంట్రాక్టు కార్మికుల కోసం ప్లాంట్ గేట్ల వద్ద వాటిని యాజమాన్యం ఏర్పాటు చేసింది. సోమవారం నుంచి డార్స్ విధానాన్ని పూర్తిగా ఎత్తివేయడంతో అందరూ బయోమెట్రిక్ హాజరు వేశారు.

సమస్యల పరిష్కారంలో వైసీపీ విఫలం



సమావేశంలో మాట్లాడుతున్న కర్రి దశేంద్ర

అగనంపూడి, ఏప్రిల్ 1: కార్మికుల సమస్యల పరిష్కరించడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని టీడీపీ 85వ వార్డు అధ్యక్షుడు కర్రి దశేంద్ర విమర్శించారు. బొర్రమాంబ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం దిబ్బపాలెంలో కార్మికులంతా సమావేశమయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కార్మిక సంక్షేమ పథకాలు అమలు ఉమ్మడి ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. కార్మిక సంక్షేమాన్ని విస్మరించిన వైసీపీకి ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బి.సత్యనారాయణ, పాము వసంతరావు, కె.తాతారావు, ఎస్.అప్పారావు, డి.సన్యాసిరావు, రెడ్డి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

బహుజన పార్టీ ఎన్నికల ప్రచారం

సింధియా, ఏప్రిల్ 1: రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధి బహుజన పార్టీతోనే జరుగుతుందని ఆ పార్టీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి అతుకంశెట్టి రామచంద్రరావు అన్నారు. జీవీఎంసీ 40వ వారు పరిధి ఏకేసీ కాలనీలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో ఏనుగు గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు. క్యాకర్తలు శంకర్, జయరాజ్ పాల్గొన్నారు.

టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జి కో-ఆర్డినేటర్లుగా రాజేశ్, శివప్రసాద్

అక్కిరెడ్డిపాలెం, ఏప్రిల్ 1: టీడీపీ గాజువాక నియోజకవర్గ బీసీ క్లస్టర్ ఇన్‌చార్జి కో-ఆర్డినేటర్లుగా శీరం రాజేశ్, తమిరి శివప్రసాద్‌లు నియమితులయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాజువాక నియోజకవర్గంలో ఉమ్మడి అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు విజయానికి కృషి చేస్తామన్నారు.

సినిమా గైడ్

- **టిల్లు స్క్వేర్ :** జగదాంబ, మెలోడి, శరత్, శ్రీరామ, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం), మోహిని, లక్ష్మీకాంత్ (గాజువాక), అరుణ (పెదగంట్యాడ), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), లిఖిత (శ్రీహరిపురం), సీతారామయ్య (పరవాడ), నటరాజ్-1 (పెందుర్తి), శ్రీరాములమ్మ (తగరపువలస)
- **గాడ్జిల్లా వర్సెస్ కాంగ్ :** శారద, శ్రీవెంకటేశ్వర, కామేశ్వరి, గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), సుకన్య (గోపాలపట్నం), లక్ష్మీకాంత్, మోహిని (గాజువాక), నటరాజ్-2 (పెందుర్తి)
- **ఆడుజీవితం :** శ్రీలీలామహల్, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), మౌర్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), గణేష్ (తగరపువలస)
- **ఓం భీం బుష్ :** సంగం, కామేశ్వరి, రమాదేవి, నరసింహ (గోపాలపట్నం), శ్రీకన్య-2 (గాజువాక), తాతా (తగరపువలస)
- **ప్రేమలు :** శ్రీకన్య, దుర్గ (మధురవాడ), లక్ష్మీకాంత్ (గాజువాక)

రైతు బజార్‌లో ధరలు (కిలో/ రూ.ల్లో)

ఉల్లిపాయలు 23, టమాటా 18, వంకాయలు (తెలుపు) 22, వంకాయలు (నలుపు) 22, బెండకాయలు 22, పచ్చిమిర్చి 44, కాకరకాయలు 34, బీరకాయలు 46, ఆనపకాయలు 12, కాలీఫ్లవర్ 22, క్యాబేజ్ 22, క్యారెట్ 30, దొండకాయలు 22, బంగాళదుంపలు 20, అరటికాయ (పె)7, మునక్కాడలు (కిలో) 32, అల్లం (పాతది) 150, బరబాటి 26, ముల్లంగి 16, నిమ్మకాయలు (కిలో) 95, గోరుచిక్కుడు 30, దోసకాయలు 16, వె ల్లుల్లి (పెద్దవి) 160, కొబ్బరికాయ (పెద్దది) 22, బీన్స్ (పెన్సిల్) 54, ఆగాకర 52, పొటల్స్ 46, కీరదోస 24, కాప్సికమ్ 64, పొట్లకాయ (పెద్దది) 20, చేమదుంపలు 40, చిలగడదుంపలు 30, కంద 60, దేముడు చిక్కుడు 64, కొండఉసిరి 90, కరివేపాకు (కిలో) 40, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 3, పాలకూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 55, బూడిద గుమ్మడికాయ 30, కర్రపెండలం 24, మామిడి అల్లం 70, బొప్పాయి 34, జామకాయలు (కిలో) 40.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	415
విజయనగరం	419
శ్రీకాకుళం	419

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	--	107
ఫారం ధర	--	127
విత్ స్కిన్	--	224
స్కిన్‌లెస్	--	234

మరికొన్ని సిటీ వార్తలు పేజీ I లో..



ప్రచారంలో ప్రజలకు నమస్కారం చేస్తున్న ఆడారి ఆనంద్‌కుమార్



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆనంద్‌కుమార్ సతీమణి మాలతి, తదితరులు

వైసీపీ హయాంలో అన్ని వర్గాలకు మేలు

వైసీపీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్

గోపాలపట్నం, ఏప్రిల్ 1: వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగిందని వైసీపీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. 91వ వార్డు బుచ్చిరాజుపాలెం గవరవీధిలో సోమవారం ఆయన ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కో-ఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముస్లింల అభ్యున్నతికి కృషి

ముస్లింల అభ్యున్నతికి కృషి చేస్తానని ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. స్థానిక సుకన్య థియేటర్ ప్రాంగణంలో ముస్లింలకు ఇఫ్తార్ విందును సోమవారం రాత్రి ఆయన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో ముస్లింల కోసం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ముహమ్మద్ ప్రవక్త బోధనలు అనుసరణీయమంటూ ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎస్‌ఏ రెహమాన్, బెహరా భాస్కరరావు, అధిక సంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు.

ఆనందకుమార్ సతీమణి మాలతి ప్రచారం

ఆర్పీ పేట, (కంచరపాలెం): పశ్చిమ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా రూపుదిద్దేందుకు త్వరలో జరగనున్న ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్‌కు ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించవలసిందిగా ఆయన సతీమణి ఆడారి మాలతి కోరారు. 56వ వార్డు పరిధి పైడిమాంబ కాలనీలో చేపట్టిన ఎన్నికల ప్రచారంలో ఆమె మాట్లాడుతూ మురికివాడల్లో పూర్తి స్థాయిలో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తామన్నారు. ఆనంద్‌కుమార్ ఎమ్మెల్యేగా గెలుపొందిన వెంటనే పైడిమాంబ కాలనీలోనే ముందుగా అభివృద్ధి పనులు ప్రారంభిస్తారని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వైసీపీ వార్డు అధ్యక్షుడు ఆడారి శ్రీనివాసరావు, పరిశీలకురాలు రమణికుమారి, పల్లా ఎర్నికుమార్, తదితరులు పాల్గొన్నారు.

చింతలలోవలో రమాకుమారి..

సింధియా: త్వరలో జరగనున్న ఎన్నికల్లో వైసీపీ పశ్చిమ అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్‌ను అధిక మెజారిటీతో గెలిపించవలసిందిగా ఆయన సోదరి, ఎలమంచిలి మునిసిపల్ ఛైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 63వ వార్డు పరిధి చింతలలోవలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆమె మాట్లాడుతూ ఆనంద్‌కుమార్‌ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపడతారన్నారు. ఇంటింటికీ వెళ్లి వైసీపీ ప్రభుత్వ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు సోమాదుల సురేశ్, పి.రాము, తదితరులు పాల్గొన్నారు.

యథేచ్ఛగా స్టీల్‌ప్లాంట్‌లోకి రిటైర్డు ఉద్యోగులు

ఉక్కుటౌన్‌షిప్, ఏప్రిల్ 1: స్టీల్‌ప్లాంట్‌లోకి ప్రవేశించాలంటే యాజమాన్యం ఇచ్చిన గుర్తింపు కార్డు తప్పనిసరి. అయితే కొంతమంది పదవీ విరమణ చేసిన ఉద్యోగులు అవేమీ పట్టించుకోకుండా యథేచ్ఛగా ప్లాంట్‌లోకి ప్రవేశిస్తున్నారు. దీనిపై పలువురు ఉద్యోగులు ఉక్కు యాజమాన్యానికి ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోతుందని పలువురు ఆరోపిస్తున్నారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులంతా తమ గుర్తింపు కార్డులను తప్పనిసరిగా యాజమాన్యానికి అప్పగించాలి. కానీ కొంతమంది ఉద్యోగులు గుర్తింపు కార్డులను అప్పగించినప్పటికీ, వాటి కలర్ జిరాక్స్‌లు తీసుకుని ప్లాంట్‌లోకి రోజూ యథావిధిగా ప్రవేశిస్తున్నారు. పదవీ విరమణ చేసిన పలువురు ఉద్యోగులు నాయకులుగా చలామణి అవుతూ రోజూ ఉక్కు కర్మాగారంలోకి యథేచ్ఛగా రాకపోకలు సాగిస్తున్నారు. ప్రతి ఉద్యోగి గుర్తింపు కార్డును క్షుణ్ణంగా పరిశీలించాకే ప్లాంట్‌లోకి అనుమతించే సీఐఎస్ఎఫ్ సిబ్బంది మాత్రం నాయకులుగా చలామణి అవుతున్న కొంత మంది రిటైర్డు ఉద్యోగులను మాత్రం ఏమీ అడగకుండానే లోపలకు పంపుతున్నారని, ఇదంతా యాజమాన్యానికి తెలిసే జరుగుతుందని పలువురు బహిరంగానే చర్చించుకుంటున్నారు.

మునిసిపల్ వర్కర్స్ యూనియన్ నేతకు నివాళి



సుబ్బారావుకు నివాళులర్పిస్తున్న గంగారావు, తదితరులు

అక్కిరెడ్డిపాలెం, ఏప్రిల్ 1: రాష్ట్రంలో మునిసిపల్ కార్మిక సంక్షేమంతో పాటు అసంఘటిత రంగ కార్మికుల హక్కుల కోసం అహర్నిశలు శ్రమించిన దివంగత గొల్లపల్లి సుబ్బారావు సేవలు నేటి నాయకులకు ఎంతో ఆదర్శనీయమని 78వ వార్డు కార్పొరేటర్ బి.గంగారావు అన్నారు. షీలానగర్ అపకీప్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం షీలానగర్‌లో జరిగిన ఏపీ మునిసిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు దివంగత సుబ్బారావు వర్ధంతి కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వై.సత్యవతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, నాయకులు ఎస్.జ్యోతీశ్వరరావు, ఎస్.సత్యారావు, ఎం.రాంబాబు, జి.మణి, ఎస్‌డీవీ శ్రీనివాస్, ఎ.వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని నిరసన



నిరసన తెలుపుతున్న నాయకులు

గాజువాక, ఏప్రిల్ 1: జీవీఎంసీ 70వ వార్డు పరిధి టీపీఎన్ కాలనీలో ఏళ్ల తరబడి ఉన్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని కోరుతూ సోమవారం టీడీపీ, జనసేన వార్డు నాయకుల ఆధ్వర్యంలో జీవీఎంసీ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. అనంతరం జెడ్సీకి వినతిపత్రం అందజేశారు. ఇటీవలే ఈ డ్రైనేజీని ఏఎంవోహెచ్ కిరణ్‌కుమార్ పరిశీలించి, సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళతానని హామీ ఇచ్చారన్నారు. అయినా ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కేవీఎస్ శంకరరావు, పి.మహాలక్ష్మి నాయుడు, కె.సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

పైప్‌లైన్ లీకేజీతో గుంతలు.. వాహన ప్రమాదాలు

» కొత్తపాలెం- నరవ మార్గ మధ్యలో మలుపు వద్ద దుస్థితి



ఎంఈఎస్ పంపుహౌస్ వద్ద పైప్‌లైన్ లీకేజీతో ఛిద్రమైన రోడ్డు

గోపాలపట్నం, ఏప్రిల్ 1: నగర పరిధి 89వ వార్డు కొత్తపాలెం గ్రామం నుంచి 88వ వార్డు నరవ గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిలో ఎంఈఎస్ పంపుహౌస్ మలుపు వద్ద నున్న పైప్‌లైన్ లీకేజీతో ఏర్పడిన గుంతలు ప్రమాదకరంగా మారాయి. మేహాద్రిగెడ్డ రిజర్వాయర్‌కు సమీపంలో డిఫెన్స్ శాఖకు చెందిన మంచినీటి సరఫరా కేంద్రాలు ఉన్నాయి. వీటినుంచి నగరంలోని డిఫెన్స్ క్వార్టర్స్‌కు నీటి సరఫరాకు మేహాద్రిగెడ్డ పరిసర ప్రాంతాల్లోని ప్లాంట్‌ల నుంచి భూగర్భపైప్‌లైన్లు ఏర్పాటు చేశారు. అయితే, ఎంఈఎస్ పంపుహౌస్ వద్ద మలుపుతో గత కొద్ది రోజులుగా అక్కడ పైప్‌లైన్ లీకేజీ తో రహదారిపై గుంతలు ఏర్పడ్డాయి. ఇప్పటికే ఈ మలుపు వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. దీనికితోడు పైప్‌లైన్ లీకేజీ నీరు నిల్వతో ప్రయాణికులకు ఇప్పుడు మరింత ప్రాణసంకటంగా మారింది. రాత్రి వేళల్లో వాహన చోదకులు ప్రమాదానిక గు రై గాయాలపాలవుతున్నారు. అయితే, ఈపైప్‌లైన్‌కు మరమ్మతులకు సంబంధిత సి బ్బంది చర్యలు చేపట్టక పోవడంతో రోజురోజుకూ గుంత పెద్దదిగా మారుతోంది. ఇకనైనాసంబంధిత అధికారులు దృష్టిసారించి పైప్‌లైన్‌కు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

జోరుగా పోలింగ్ స్టేషన్లలో మరమ్మతులు



గుల్లలపాలెం పోలింగ్ స్టేషన్ ఎదుట ర్యాంప్ ఏర్పాటు చేసిన దృశ్యం

మల్కాపురం, ఏప్రిల్ 1 : పారిశ్రామిక ప్రాంతంలో పోలింగ్ స్టేషన్‌లలో మౌలిక సౌకర్యాల కల్పన, మరమ్మతు పనులు జోరుగా సాగుతున్నాయి. ఒకే గది రెండు పోలింగ్ స్టేషన్‌లు ఉన్న స్థానంలో పార్టిసేన్ చేస్తున్నారు. అలాగే విద్యుత్, ఫ్యాన్‌ల సమస్యలను కూడా పరిష్కరించే పనిని జీవీఎంసీ సిబ్బంది చేపడుతున్నారు. ఇప్పటికే సమస్యలున్న పోలింగ్ స్టేషన్‌లను జీవీఎంసీ అధికారులు, ఈ ప్రాంత ఎన్నికల అధికారులు గుర్తించి వాటిని పూర్తికి చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీచేశారు. ఈ నేపథ్యంలో సిబ్బంది వారి పనులు చేపడుతున్నారు.

ఎంపీ అభ్యర్థి పర్యటనలో పాల్గొన్న ఆర్‌పీ తొలగింపు

» 'ఆంధ్రజ్యోతి' కథనానికి స్పందన

ఎన్.ఎ.డి. జంక్షన్ ఏప్రిల్ 1: జీవీఎంసీ 52వ వార్డు కరాసలో ఈనెల 29న వైసీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ పర్యటనలో పాల్గొన్న ఆర్‌పీ అనురాధపై యూసీడీ ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారు. ఈ పర్యటనపై 'ఆంధ్రజ్యోతి'లో ఆర్పీలు స్వాగతం పేరిట కథనం వచ్చింది. దీంతో ఎన్నికల కమిషన్ నిబంధనలను అనుసరించి విచారణ చేపట్టి ఆర్‌పీని విధులు నుంచి తొలగించినట్లు యూసీడీ ఉన్నతాధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఘటనపై ఎయిర్ పోర్టు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

సీపీఎం నేత సుబ్బారావు గొప్ప ఉద్యమ నేత



సుబ్బారావు చిత్రపటంనకు నివాళులర్పిస్తున్న నాయకులు

మల్కాపురం, ఏప్రిల్ 1: గ్రేటర్ విశాఖ 60వ వార్డు శ్రీహరిపురం మహాత్మాగాంధీ మార్కెట్ ఆ వరణలో సీపీఎం నేత సుబ్బారావు ప్రథమ వర్ధంతి కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు నివాళులర్పించారు. అనంతరం జీవీఎంసీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షుడు ఆర్ లక్ష్మణమూర్తి మాట్లాడారు. కామ్రేడ్ సుబ్బారావు జీవీఎంసీ కాంట్రాక్ట్ కార్మికులకు 11వేత ఉన్న 21వేల వరకు పెరగడంతో సుబ్బారావు పాత్ర కూడా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయు) అధ్యక్షులు కె.రమణ, జోన్ నాయకులు బి.రాంబాబు, డి.రాము, రాజు, తిరుపతిరావు, గంగులు, అప్పారావు, ఆదినారాయణ, రైల్‌బాబు, కుమార్, వెంకటేష్, ఎస్.దేవి, ఆదిలక్ష్మి, అప్పలకొండ, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

నేడు పోలిపిల్లి అమ్మవారి పండుగ



పోలిపిల్లి అమ్మవారు

వేపగుంట ఏప్రిల్ 1: అప్పన్నపాలెం పరిసర ప్రాంతాల ఆరాధ్యదైవం పోలిపిల్లి అమ్మవారి పండగ మహోత్సవం మంగళవారం నిర్వహించనున్నట్టు ఆలయ నిర్వాహక కమిటీ సభ్యుడు పీతల విష్ణుమూర్తి తెలిపారు. ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు, మొక్కుల చెల్లింపు, అనుపు ఉత్సవం నిర్వహించనున్నారు. మధ్యాహ్నం అన్న సమారాధ ఉంటుంది. సాయంత్రం పరస జరగనుంది. సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

వేదమాత గాయత్రి దేవి ఆలయ ప్రారంభోత్సవాలు

పెందుర్తిరూరల్: గ్రేటర్ 95వ వార్డు వేపగుంట దరి చీమలాపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ వేదమాత గాయత్రీ దేవి ఆలయ ప్రారంభమహోత్సవాలు ఈనెల 2నుంచి 4వ తేదీ వరకు నిర్వహించనున్నారు. విశ్వగురు పీఠాధిపతి శ్రీవిశ్వయోగ మహారాజ్ మంగళా శాసనంతో సద్గురు పెంటకోట బాలమురళీకృష్ణ గురూజీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేట్టనున్నట్టు గాయత్రి ఛారిటబుల్ ట్రస్ట్ తెలిపింది. 2న శోభాయాత్ర, గణపతి పూజలతో ఉత్సవాలకు శ్రీకారం చుట్టనున్నారు. 3న సద్గురువుల ఆధ్యాత్మిక ప్రసంగాలు, చిన్నారులతో సాంస్కృతిక కార్యక్రమాలు, 4న విగ్రహ ప్రతిష్ఠాపన నిర్వహించనున్నారు.



ఉక్కు సీజీఎం స్తోథితో మాట్లాడుతున్న ఇంటక్ నాయకులు

కార్మిక సమస్యలు పరిష్కరించాలని వినతి

ఉక్కుటౌన్‌షిప్, ఏప్రిల్ 1: స్టీల్‌ప్లాంట్‌లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకుండా వారిని ఇబ్బందులకు గురి చేసే చర్యలకు యాజమాన్యం పాల్పడుతుండడం సమంజసం కాదని ఇంటక్ ప్లాంట్ అధ్యక్షుడు నీరుకొండ రామచంద్రరావు అన్నారు. సీజీఎం (వర్క్స్) స్తోథితో సోమవారం ఇంటక్ నాయకులు సమావేశమయ్యారు. బయోమెట్రిక్‌కు తాము వ్యతిరేకం కాదని, కానీ ముందుగా కార్మికులకు ప్లాంట్‌లో కనీస సౌకర్యాలు కల్పించాలని, ప్లాంట్ ఉత్పత్తి మరింతగా పెంచాలని కోరారు. ఈ నెల జీతాలను కూడా త్వరితగతిన అందించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎస్‌ఏ నాయుడు, జగదీశ్‌కుమార్, రాథోడ్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

'చంద్రబాబు సీఎం కాగానే పింఛన్ రూ.4 వేలు'



శ్రీనగర్‌లో ప్రచారంలో పాల్గొన్న పల్లా శ్రీనివాసరావు, తదితరులు

శ్రీనగర్/కూర్మన్నపాలెం, ఏప్రిల్ 1: తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కాగానే పేదోడి పింఛన్ నాలుగు వేల రూపాయలు చేస్తారని, ప్రతినెలా ఒకటో తేదీన అందజేయడం జరుగుతుందని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు తెలిపారు. 71వ వార్డు పరిధి శ్రీనగర్, 87వ వార్డు వడ్లపూడిల్లో సోమ వారం ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే ప్రప్రథమంగా పేదోడికి పింఛన్ అందజేయాలన్న మంచి ఆలోచన దివంగత ఎన్టీఆర్‌కు వచ్చిందని, దీనిని అమలు చేస్తూ నెలకు రూ.200 చొప్పున పెన్షన్‌ను లబ్ధిదారులకు అందించారన్నారు. ఆ పింఛన్‌ను చంద్రబాబు రూ.2,000కు పెంచారన్నారు. అయితే సీఎం జగన్ తాము అధికారంలోకి వస్తే మొదటి ఏడాదిలోనే రూ.3,000 చొప్పున పింఛన్ అందిస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక ఏడాదికి రూ.250 చొప్పున ఐదేళ్లలో రూ.మూడు వేలు చేసి ప్రజలను మోసం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు ప్రసాదుల శ్రీనివాస రావు, బొండా జగన్, పప్పు శంకరరావు, పప్పు రాజారావు, కరణంరెడ్డి నరసింగరావు, కరణం కనకారావు, చైతన్య, గంధం వెంకటరావు, లంకల మురళీదేవి, కె.సహదేవరావు, తదితరులు పాల్గొన్నారు.

పట్టా రామ అప్పారావుకు సత్కారం

అగనంపూడి, ఏప్రిల్ 1: అగనంపూడి, ఉక్కు నిర్వాసిత కాలనీలతో పాటు పరిసర ప్రాం తాల్లో దివ్యాంగులకు చేయూతనిస్తూ, వారి ఉన్నతికి విశేషంగా కృషి చేస్తున్న సమాచార హక్కు చట్టం ఉద్యమకర్త పట్టా రామ అప్పారావును సోమవారం దివ్యాంగ సంస్థల నెట్‌వర్క్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కంచారు. ఈ సందర్భంగా రామ అప్పారావును అందిస్తున్న సేవలను పలువురు కొనియాడారు. కార్యక్రమంలో ప్రతినిధులు కావ్య, జీలకర్ర రమణ, శ్రీనివాస్, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

65వ వార్డులో యజ్ఞశాల ప్రారంభ పూజలు

పెదగంట్యాడ, ఏప్రిల్ 1: జీవీఎంసీ 65వ వార్డు పరిధి వెంకటాద్రిపై ఉన్న ఆలయంలో శ్రీదేవి, భూదేవి సమేత వేంటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాల్లో భాగంగా సోమవారం స్వామివారి యజ్ఞశాల ప్రారంభ పూజలు నిర్వహించారు. విశ్వక్సేన పూజ, అగ్నిమదనం, కుంభారాధన, అగ్ని ప్రతిష్ఠ, పూర్ణాహుతి, మంగళశాసనాలు, తదితర పూజాది కార్యక్రమాలను వేదపండితులు చేపట్టారు. పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ ఛైర్మన్ దొడ్డి రమణ, ధర్మకర్త మంత్రి మంజుల, నాగేశ్వరరావు, బాలామణి, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకులతో పంచకర్ల రమేశ్‌బాబు భేటీ



మాజీ ఎంపీపీ రెడ్డి వరలక్ష్మి, జడ్పీటీసీ మాజీ నారాయణరావుతో పంచకర్ల

పెందుర్తి, ఏప్రిల్ 1: నియోజకవర్గంలో ఎమ్మెల్యే కూటమి అభ్యర్థి పంచకర్ల రమేశ్‌బాబు సోమవారం టీడీపీ నేతలతో భేటీ అయ్యారు. రాంపురంలో మాజీ ఎంపీపీ రెడ్డి వరలక్ష్మి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు రెడ్డి నారాయణరావు వద్దకు వెళ్లి ఈ సందర్భంగా వారితో చర్చించారు. కూటమి అభ్యర్థిగా పోటీచేస్తున్న తన గెలుపునకు టీడీపీ శ్రేణులు సహకరించాలని పంచకర్ల ఈ సందర్భంగా కోరారు. వైసీపీని ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నార న్నారు. ఈసందర్భంగా పంచకర్లను నారాయణరావు, వరలక్ష్మి సన్మానించారు. అంతకు ముందు పంచకర్ల రమేశ్‌బాబు 97వ వార్డు టీడీపీ కార్పొరేటర్ సేనా పతి వసంత శంకరరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నేత సేనాపతి శంకరరావు, సేనాపతి బుజ్జి పాల్గొన్నారు,

వైభవంగా నూకాంబిక జాతర మహోత్సవాలు



అలంకరణలో అమ్మవారు

మురళీనగర్, ఏప్రిల్ 1 ; 49వ వార్డు బర్మాక్యాంపు శ్రీ నూకాంబికా అమ్మవారి దేవస్థానంలో కొత్త అమావాస్య జాతర మహోత్సవాలు కన్నుల పండువగా సాగుతున్నాయి. మూడోరోజైన సోమవారం అమ్మవారిని అత్యధిక సంఖ్యలో భక్తు లు దర్శించుకున్నారు. మాలలు ధరించిన వారు కాలినడకన వచ్చి మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఉదయం ఆలయంలో పండితులు చిట్టిబాబు శర్మ కుంకుమార్చన తదితర పూజలు భక్తులతో నిర్వహించారు. ఆలయ ఈవో నగేశ్, గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు ఉత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

ఘనంగా వరప్రసాద్ జన్మదిన వేడుకలు



శుభాకాంక్షలు తెలియజేస్తున్న విష్ణుకుమార్‌రాజు

మాధవధార, ఏప్రిల్ 1 ; తెలుగుదేశం పార్టీ సీనియరు నాయకులు, 50వవార్డు పార్టీ అధ్యక్షులు సనపల.వరప్రసాద్ జన్మదిన వేడుకలు సోమవారం కార్యకర్తల మధ్య నిర్వహించారు. ఈ వేడుకల్లో ఉత్తర నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పెన్మెత్స. విష్ణు కుమార్‌రాజు అతిథిగా హాజరై వరప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలియజేసారు.తెలుగుయువత వార్డు యూత్ సెక్రటరీ మదన్, జనసేన నాయకులు బి. రఘు, వెంకటరావు తదితరులు ఉన్నారు.

ప్రత్యేక తనిఖీలు



డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు

సీతంపేట, ఏప్రిల్ 1: ఎన్నికల నేపథ్యంలో అక్రమ నగదు, గంజాయి , మ ద్యం అ క్రమ రవాణా నిరోధానికి సెబ్ అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ సుబ్బారావు ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. రైల్వేస్టేషన్, పార్శిల్ సర్వీసులు ఇతర ప్రాంతాల్లో డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేపట్టారు. సెబ్ పోలీసు ఇన్‌స్పెక్టర్ రాజుల నాయుడు, ఎస్‌ఐ ఎస్.ముసలనాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా..

» 'దక్షిణం' కూటమి అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్

అక్కయ్యపాలెం, ఏప్రిల్ 1: దక్షిణ నియోజకవర్గాన్ని ఆదర్శంగా నిలపడమే తన లక్ష్యమని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. సోమవారం విశాఖ పార్లమెంట్ అభ్యర్థి శ్రీభరత్‌తో కలిసి వంశీకృష్ణ శ్రీనివాస్ రైల్వే న్యూకాలనీ లక్ష్మీగణేష్ ఆలయం వద్ద నుంచి ప్రచారం ప్రారంభించారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు, దక్షిణ నియోజకవర్గ ఇన్‌చార్జి గండి బాబ్జీ ఈ ప్రచారంలో పాల్గొని గ్లాస్ గుర్తుకు ఓటు వేయమని అభ్యర్థించారు. రైల్వే న్యూ కాలనీ నుంచి దొండపర్తి వరకు ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో టీడీపీ ఆర్గనైజింగ్ కార్యదర్శి అక్కిరెడ్డి జగదీష్, వార్డు అధ్యక్షుడు కన్నం వెంకటరమణారావు, ఎంఎల్ఎన్ రావు, ఉత్తర నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షులు పిలక శ్రీదేవి, కుప్పిలి కుంతిదేవి, గట్టు సీత తదితరులుపాల్గొన్నారు.



ప్రచారంలో పాల్గొన్న శ్రీభరత్, వంశీకృష్ణ శ్రీనివాస్

దివ్యాంగులకు రాజకీయ ప్రాధాన్యం కల్పించాలి

- సదస్సులో వక్తలు



మాట్లాడుతున్న అసిస్టెంట్ డైరెక్టర్ మాధవి

డాబాగార్డెన్స్, ఏప్రిల్ 1: దివ్యాంగుల హక్కుల్లో దేశం గణనీయమైన ప్రగతిని సాధిస్తున్నా, రాజకీయంగా వారికి ప్రాధాన్యం కల్పించడంలో వెనుకపడినట్టు పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. సోమవారం డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో వికలాంగుల నెట్‌వర్క్ అండ్ పూర్ణమిదం సంయుక్త ఆధ్వర్యంలో నేషనల్ సెంటర్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ ఫర్ డిసెబుల్డ్ పీపుల్ సౌజన్యంతో దక్షిణ భారత ప్రాంతీయ సదస్సు 'రాజకీయ క్షేత్రంలో దివ్యాంగుల పాత్ర' అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ దేశంలో కోటికి మందికిపైగా జనాభా ఉన్న దివ్యాంగుల అభివృద్ధి కోసం సమగ్రమైన మేనిఫెస్టోను దాదాపు 15 వేల మంది వ్యక్తుల సలహాలతో రూపొందించామని, ఇది సక్రమంగా అమలుకు రాజకీ యపార్టీలు ముందుకు రావాలని వక్తలు డిమాండ్ చేశారు. సదస్సులో న్యూఢిల్లీకి చెందిన ఎన్‌సీపీఈడీపీ ప్రతినిధి అక్షయ్, జాతీయ వికలాంగుల నెట్‌వర్క్ తెలుగు రాష్ట్రాల ఇన్‌చార్జి నల్గొండ శ్రీనివాసులు, అసిస్టెంట్ డైరెక్టర్ మాధవి, ప్రతినిధులు ఇనుముల సతీశ్, ఏపీ ఇన్‌చార్జి జీలకర్ర రమణ, పూర్ణమిదం వ్యవస్థాపకురాలు కావ్య పూర్ణిమ, వైజాగ్ వలంటీర్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.సతీష్ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

విశాఖలో శాంతి భద్రతలకు విఘాతం జగన్ చలువే

టీడీపీ జిల్లా అధ్యక్షుడు గండిబాబ్జీ

మహారాణిపేట, ఏప్రిల్ 1: విశాఖలో శాంతి భద్రతల విఘాతం కలగటానికి జగనే కారణమని టీడీపీ జిల్లా అధ్యక్షుడు గండిబాబ్జీ ఒక ప్రకటనలో ఆరోపించారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత విశాఖ గంజాయి, డ్రగ్స్ కు అడ్డాగా మారిందన్నారు. నేడు గన్స్, కత్తులతో కొట్లాటలు జరగుతున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. ఇలా నగరంలో శాంతి భద్రతలు లేకుండా పోయాయన్నారు. విశాఖకు చెడ్డ పేరు తీసుకు వచ్చిన ఘనత జగన్ కే చెందుతుందని ఆయన ఎద్దేవా చేశారు.

13 మంది వలంటీర్లు రాజీనామా

పెందుర్తి, ఏప్రిల్ 1: మండలంలోని గొరపల్లి సచివాలయ పరిధిలోని 13 మంది వలంటీర్లు రాజీనామా చేసినట్టు ఎంపీడీపీ రవికుమార్ సోమవారం తెలిపారు. ఆ సచివాలయ పరిధిలోని కార్యదర్శికి ఈ రాజీనామా లేఖలను అందజేశారన్నారు. వీటిని ఆమోదించామన్నారు.

పూర్ణామార్కెట్‌లో ఆశీలు వివాదం

గడువు ముగిసినా కాంట్రాక్టర్ సిబ్బంది వసూళ్లు



మినీ వ్యాన్ డ్రైవర్‌నుంచి ఆశీలు వసూలు చేస్తున్న సిబ్బంది

పూర్ణామార్కెట్, ఏప్రిల్ 1: పూర్ణామార్కెట్ ఆశీలు వసూలు వ్యవహారం మరోమారు వివాదాస్పదంగా మారింది. ఈమార్కెట్‌లో ఆశీలు కాంట్రాక్టర్ గడువు మార్చి 31 తేదీతో ముగిసింది. ఏప్రిల్ ఒకటి నుంచి జీవీఎంసీ రెవెన్యూ పరిధిలో ఆశీలు వసూలు చేయాల్సి ఉంది. కాంట్రాక్టర్ ఇవేవీ పట్టించుకోకుండా సోమవారం పార్కింగ్ స్థలంలో వా హనాలతో పాటు సరుకులోడుతో వచ్చే మినీ వ్యా న్లునుంచి సిబ్బందితో వసూళ్లకు పాల్పడ్డారు. సరుకులోడుతో వచ్చిన మినీవ్యాన్ డ్రైవర్ రమణ అనే వ్యక్తినుంచి అదనపు సొమ్ము డిమాండ్ చేశారు. సాధారణంగా పార్కింగ్ స్థలంలో రూ.10 నుండి 15 రూ. వరకు వసూలు చేయాల్సి ఉండగా, రూ. 50 చేసినట్టు మినీ వ్యాన్ డ్రైవర్ రమణ వాపోయారు. దీనికితోడు దౌర్జన్యానికి పాల్పడినట్టు వెల్లడించారు.తక్షణం జీవీఎంసీ సిబ్బందికి ఆశీలు వసూలు బాధ్యతలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

సీఎం జగన్‌కు ఐదేళ్ల తర్వాత జనం గుర్తొచ్చారు'

సీతంపేట, ఏప్రిల్ 1: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఐదేళ్లు తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చుని ఇప్పుడు జనాలను చూస్తుంటే కొత్తగా కనిపిస్తున్నట్టుందని జనసేన పార్టీ కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ విమర్శించారు. ఎన్నికల కమిషన్ వలంటీర్లు ఈనెల సామాజిక పింఛన్లు పంపిణీ చేయరాదని ఆదేశించిదని, దీనిని జనసేన, టీడీపీ, బీజేపీ కూటమి నేతలు లబ్ధిదారులకు అన్యాయం చేస్తున్నట్టు వైసీపీ నేతలు మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. పౌరగ్రంథాలయంలో సోమవారం ఆయన విలేకరులతతో ఆయన మాట్లాడారు. ఖజానాలో డబ్బులు ఖాళీ అయి, పెన్షన్ చెల్లింపులు నాలుగు రోజులు వెనక్కి నెట్టారన్నారు.ఈ పెన్షన్ సొమ్ముతోపాటు వైసీపీ శ్రేణులతో నగదు పంచిపెట్టాలని దురాలోచన చేసిందన్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత విశాఖ క్రికెట్‌లో అనేక దారుణాలు చోటుచేసుకుంటున్నాయన్నారు.

'పశ్చిమ'లో 222 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు



పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న ఆర్డీవో, సీఐ

జ్ఞానాపురం, ఏప్రిల్ 1: సార్వత్రిక ఎన్నికలకు పశ్చిమనియోజకవర్గ పరిధిలో 222 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆర్డీవో, పశ్చిమ రిటర్నింగ్ అఫీసర్ డి.హుస్సేన్ సాహెబ్ అన్నారు. సోమవారం జ్ఞానాపురంలోని పశ్చిమ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మే 13వ తేదీన జరిగే 222 పోలింగ్ కేంద్రాల్లో 69లను సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించామన్నారు. ఇప్పటి వరకు 11 మంది నుంచి 15,39,400 లక్షల నగదు సీజ్ చేసినట్టు చెప్పారు. వీటితో పాటు 110 కేజీల గంజాయి, 25 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని 9మందిపై కేసులు నమోదు చేశామన్నారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన 7గురుపై కేసులు నమోదుచేశామన్నారు. ఎక్కువ శాతం మంది ఓటు వినియోగించుకునేలా వారిలో చైతన్యం తెచ్చేందుకు స్వీప్ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. ఏదైనా ఫిర్యాదు చేయాలనుకునే ఓటర్లు ఆర్.ఓ కార్యాలయంలో 0891- 2944955 నంబరుతో కంట్రోల్ రూం ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికలు ప్రశాంతగా, పారదర్శకంగా జరిగేందుకు రాజకీయ పార్టీలు, అభ్యర్థులు సహకరించాలని కోరారు. అనంతరం సీఐతోకలసి ఆయన సమస్యాత్మక పోలింగ్ కేం ద్రాలను తనిఖీ చేశారు.

ట్రాఫిక్ మేనేజర్‌కు ఘన సత్కారం..



ట్రాఫిక్ మేనేజర్ రత్నశేఖరరావును సత్కరిస్తున్న పోర్టు చైర్మన్ అంగముత్తు

డాబాగార్డెన్స్, ఏప్రిల్ 1: సరకు రవాణాలో విశాఖపట్నం పోర్టు నూతన రికార్డులను నెలకొల్పి చరిత్ర పుటల్లో తన పేరును పునర్లిఖించిందని పోర్టు కార్యదర్శి టి.వేణుగోపాల్ అన్నారు. ఈ ఘనత సాధించడంలో కృషి చేసిన పోర్టు ట్రాఫిక్ మేనేజర్ బి.రత్నశేఖరరావు బదిలీ కావడంతో ఆయనను పోర్టు చైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోర్టు చీఫ్ విజిలెన్స్ అధికారి పీఎస్ఎల్ స్వామి, పోర్టు విభాగాధిపతులు పాల్గొన్నారు.

విశాఖ 'ఉక్కు'ను దోచుకునేందుకు ప్రయత్నాలు

ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ.పాల్

విజయవాడ (ధర్నాచౌక్), ఏప్రిల్ 1: విశాఖ ఉక్కు కర్మాగారాన్ని దోచుకోవడానికి ప్రయత్నిస్తున్నారని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కె.ఎ.పాల్ ఆరోపించారు. గాంధీనగర్‌లోని ఓ ప్రముఖ హోటల్‌లో సోమవారం ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడారు. రాష్ట్ర మంత్రి బొత్స సత్యనారాయణకు సిగ్గులేదన్నారు. పనికిమాలిన అతనికి వైసీపీ ప్రభుత్వం మంత్రి పదవి ఇచ్చిందన్నారు. గంగవరం పోర్టును వైసీపీ ప్రభుత్వం అమ్మడం లేదా అని ప్రశ్నించారు. గత మూడేళ్లుగా విశాఖస్టీల్‌ను అమ్మకుండా తాను అడ్డుపడుతున్నట్టు చెప్పారు. స్టీల్‌ప్లాంట్ అమ్మకుండా నేనే ఆపానని పవన్ కల్యాణ్ ప్రగల్భాలు పలుకుతున్నారని విమర్శించారు. దేశాన్ని, రాష్ట్రాన్ని కాపాడేది తమ పార్టీ మాత్రమేనన్నారు. విశాఖ నుంచి తనను పార్లమెంట్ సభ్యుడిగా గెలిపించాని కోరారు.

విద్యార్థులకు ఆర్థిక సాయం

సీతమ్మధార, ఏప్రిల్ 1: వెనుకబడిన కుటుంబాలకు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులకు రూ.10 వేలు చొప్పున 130 మంది విద్యార్థులకు మద్దిలపాలెం, చైతన్యనగర్ కాకతీయ కల్చరల్ అసోసియేషన్ ఆర్థిక సహాయం అందచేసింది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు కె.రాంబాబు విద్యార్థులకు స్కాలర్ సిప్ చెక్కులను అందచేశారు. నగరంలోని వివిధ పాఠశాలలు, కళాశాలల్లో 9వ తరగతి నుంచి డిగ్రీ వరకు చదువుతున్న విద్యార్థులకు ఎంపిక చేసి స్కాలర్‌షిప్‌ను అందచేశారు. సొసైటీ కార్యదర్శి ఆర్.వెంకటేశ్వరరావు, కోశాధికారి ఎ.కృష్ణ బాలాజీ, ఉపాధ్యక్షులు డి.బాబూరావు, జి.సాంబశివరావు, పూర్వ అధ్యక్షులు ఎం.వెంకటరావు, సభ్యులు పాల్గొన్నారు.

కళాకారుల క్రికెట్ టోర్నీ విజేత డాల్ఫిన్ డ్యాన్స్



ట్రోఫీతో విజేతగా నిలిచిన డాల్ఫిన్ జట్టు

విశాఖపట్నం (స్పోర్ట్సు), ఏప్రిల్ 1: వాల్తేరు రైల్వే స్టేడియంలో జరిగిన కళాకారుల క్రికెట్ టోర్నీలో డాల్ఫిన్ డ్యాన్స్ చాంపియన్ ట్రోఫీని కైవసం చేసుకోగా, సింహగిరి ఎలెవెన్ రన్నరప్‌గా నిలిచింది. మహిళల విభాగంలో శివ జ్యోతి ఎలెవెన్, సంధ్యా ప్రియదర్శిని ఎలెవెన్ జట్లు విన్నర్, రన్నరప్‌గా నిలిచాయి. సోమవారం జరిగిన టోర్నీ ముగింపు కార్యక్రమానికి ప్రముఖ సినీ నిర్మాత కంచర్ల అచ్యుతరావు, పైడా విద్యా సంస్థల అధినేత పైడా కృష్ణప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరై విజేతలకు ట్రోఫీలు అందజేసి అభినందించారు. విశాఖ కళాకారుల సంక్షేమ సంఘం ప్రతినిధులు, నిర్వాహకులు గణేష్, కే.జనార్దన్, ఆర్.యాదకుమార్, తిరుమలరావు పాల్గొన్నారు.

టీడీపీ 51వ వార్డు అధ్యక్షునిగా కీర్తి నియామకం

మాధవధార, ఏప్రిల్ 1 ; మాధవధార టీడీపీ 51వ వార్డు నూతన అధ్యక్షునిగా సనపల.కీర్తి నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ జిల్లా అధ్యక్షుడు గండి.బాబ్జీ నుంచి ఉత్తర్వులు అందుకున్నారు. మాధవధార పూర్వ వార్డు 39వ వార్డు కార్పొరేటర్‌గా కీర్తి తండ్రి సనపల.సీతారామాంజనేయులు టీడీపీనుంచి మూడుసార్లు గెలుపొంది హ్యాట్రిక్ కార్పొరేటర్‌గా పనిచేశారు. తనకు వార్డు అధ్యక్షునిగా బాధ్యతలు అప్పగించిన పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

టీడీపీపై వైసీపీ విషప్రచారం

» సోషల్ మీడియా వేదికగా వలంటీర్లకు వైసీపీ నాయకుల మెసేజ్‌లు

» ఫింఛన్ల పంపిణీ టీడీపీ కారణంగానే ఆగిందని ఇంటింటికీ వెళ్లి చెప్పాలని వలంటీర్లపై ఒత్తిడి

రోలుగుంట, ఏప్రిల్ 1: ఎన్నికల వేళ అధికార వైసీపీ దుష్ప్రచారానికి పాల్పడుతున్నది. ఫింఛన్ల పంపిణీకి వలంటీర్లను దూరంగా ఉంచాలన్న ఎన్నికల కమిషన్ ఆదేశాలను అధికార పార్టీ తనకు అనుకూలంగా మార్చుకుంది. వాట్సాప్ గ్రూపుల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నది. "వలంటీర్లకు ముఖ్యగమనిక. టీడీపీ నాయకుల ఎన్నికల కమిషన్‌కు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మన ద్వారా ఇంటింటికీ అందజేసే పెన్షన్లు నిలిపివేశారు. మన అవ్వ, తాతలకు బాధ్యతగా ఇచ్చే పెన్షన్ కార్యక్రమాన్ని ఆపింది టీడీపీయేనని ప్రతీ గడపకు వెళ్లి చెప్పండి. రెండు నెలల్లో జగనన్న ప్రభుత్వం మళ్లీ వస్తుంది. ప్రతీ నెల పింఛన్ ఇస్తాం అని చెప్పాలని మనవి" అంటూ రోలుగుంట మండలంలోని వలంటీర్ల వాట్సాప్ గ్రూపుల్లో, వైసీపీ సోషల్ మీడియా గ్రూపుల్లో ప్రచారం చేస్తున్నారు. కాగా ఫించన్లను వలంటీర్లతో పంపిణీ చేయించొద్దంటూ టీడీపీయే ఇలా చేసిందని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ ఆదివారం రోలుగుంటలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కూడా ఆరోపించారు.



వాట్సాప్ మెసేజ్

చేపల మార్కెట్‌లో బినామీలపై విచారణ

ముగ్గురితో కమిటీ వేసిన వీఎంఆర్‌డీఏ

విశాఖపట్నం, ఏప్రిల్ 1 (ఆంధ్రజ్యోతి): నగరంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపాన వీఎంఆర్‌డీఏ నిర్మించిన చేపల మార్కెట్‌లో బినామీలపై ఫిర్యాదులు అధికం కావడంతో విచారణకు కమిటీని నియమించారు. ఇక్కడ మార్కెట్ బయట ఎండు చేపల ఉత్పత్తులు విక్రయించుకోవడానికి 11 మందికి దుకాణాలు కేటాయించారు. వాటిలో 80 శాతం అక్కడి సంఘం ప్రతినిధుల చేతుల్లోనే ఉన్నాయి. వాటిని వారు అధిక రేట్లకు అద్దెకు ఇచ్చుకొని లాభపడుతన్నారు. దీనిపై ఫిర్యాదులు అందడంతో మూడు నెలల క్రితం 'ఫిష్ మార్కెట్‌లో బినామీ దందా' శీర్షికతో 'ఆంధ్రజ్యోతి' కథనం ప్రచురించింది. దీనిని జత చేస్తూ ఫిషర్ మెన్ యూత్ అసోసియేషన్ 'స్పందన'లో కలెక్టర్‌కు గత ఫిబ్రవరిలో ఫిర్యాదు చేసింది. అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంతో మరో ఇద్దరు తాజాగా ఫిర్యాదు చేశారు. ఒకే అంశంపై ఫిర్యాదులు అధికం కావడంతో వీఎంఆర్‌డీఏ సెక్రటరీ కీర్తి దీనిపై విచారణకు ఆదేశించారు. ముగ్గురు ఉద్యోగులతో కమిటీని నియమించారు. చేపల మార్కెట్‌లో ఎవరికి దుకాణాలు కేటాయించారు?, వాటిలో ఎవరు ఉంటున్నారు?, అక్కడ చెల్లిస్తున్న అద్దె ఎంత? జమ అవుతున్నది ఎంత? తదితర వివరాలతో 15 రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. బినామీలను తొలగించి, పేద మత్స్యకార మహిళలకు అక్కడ అవకాశం ఇవ్వాలని యూత్ అసోసియేషన్ డిమాండ్ చేస్తోంది.



చేపల మార్కెట్

గ్రీన్ ఛానల్ ద్వారా గుండె తరలింపు



తిరుపతికి గుండెను తరలిస్తున్న దృశ్యం

గోపాలపట్నం, ఏప్రిల్ 1: బ్రెయిన్‌డెడ్‌కు గురైన వ్యక్తి గుండెను గ్రీన్ ఛానల్ ద్వారా తిరుపతికి తరలించారు. నగరంలోని షీలానగర్‌లోని కిమ్స్ ఐకాన్ ఆస్పతిలో సంబంధిత బ్రెయిన్‌డెడ్ అయిన వ్యక్తి గుండెను గ్రీన్ ఛానల్ ద్వారా సోమవారం రాత్రి 10.30 గంటలకు విశాఖ విమానాశ్రయానికి తీసుకువచ్చారు. ఇక్కడ నుంచి ప్రత్యేక విమానంలో తిరుపతిలోని పద్మావతి హృదయాలయ ఆస్పత్రికి వైద్య బృందం ఆధ్వర్యంలో తరలించింది.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

సీతమ్మధార, ఏప్రిల్ 1: ఆశీల్‌మెట్ట విద్యుత్ సెక్షన్ ఆఫీస్ పరిధిలో నిర్వహణ పనులు చేపట్టనున్నందున మంగళవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు ఈపీడీసీఎల్ జోన్ 1 ఈఈ బి.సింహాచలం నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. గురుద్వారా ప్రాంతం, సీతంపేట ప్రాంతం, జీవీకే ప్లాజా, రామా ఆసుపత్రి ప్రాంతం, సీతంపేట మెయిన్ రోడ్డు, దుర్గాగణపతి ఆలయం ప్రాంతాల వినియోగదారులు సహకరించాలని కోరారు.

హెచ్‌బీ కాలనీ ఫీడర్ పరిధిలో....

హెచ్‌బీ కాలనీ ఫీడర్ పరిధిలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు. హెచ్‌బీ కాలనీ, చాకలిపేట, సైల్ క్వార్టర్స్ ప్రాంతం, ఆదర్శనగర్, సింహాద్రిపురం, వుడా అపార్ట్‌మెంట్స్, ఎల్ఐసీ ఆఫీస్ ప్రాంతం, ఓల్డ్ ఏసీబీ ఆఫీస్ ప్రాంతం, డాక్టర్స్ కాలనీ, పోస్టు ఆఫీస్ ప్రాంతం, హెచ్‌బీ కాలనీ లాస్ట్ బస్సు స్టాప్, కేఆర్ఎం కాలనీ, భానునగర్, డ్రెజింగ్ కార్పొరేషన్, సీఎంఆర్ హౌస్ ప్రాంతం, దుర్గానగర్, లక్ష్మీనారాయణ నగర్, సంజయ్ గాంధీ కాలనీ, పాత వెంకోజీపాలెం, కృష్ణ కాలేజీ రోడ్డు, న్యూ వెంకోజీపాలెం, ఎంవీపీ అపార్ట్‌మెంట్స్, జేఆర్ నగర్, యల్లమాంబ టెంపుల్, భూలోకమాత ఆలయం ప్రాంతాల్లో వినియోగదారులు గమనించాలని ఈఈ కోరారు.

అర్ధాకలితో నిర్మాణ రంగ కార్మికులు

... 5వ పేజీ తరువాయి

వందలాది మంది కార్మికులు అర్ధాకలితో గడపాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఉత్తరాంధ్రలోని అనేక ప్రాంతాల నుంచి నగరానికి వలస వచ్చిన కార్మికుల్లో ఎంతోమంది ఇక్కడ పనుల్లేక సొంత గ్రామాలకు తిరిగి వెళ్లి వ్యవసాయ కూలీలుగా జీవనం సాగిస్తున్నారు. ఇప్పటికీ ఇక్కడ పరిస్థితులు సర్దుకోకపోవడంతో చాలామంది గ్రామాల్లోనే ఉండిపోయారు.

సంక్షేమ బోర్డు రద్దుతో ఇబ్బందులు

భవన నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికుల సంక్షేమ కోసం గతంలో సంక్షేమ బోర్డును ఏర్పాటుచేశారు. పది లక్షల రూపాయల కంటే ఎక్కువ వ్యయంతో నిర్మించే భవనాల నుంచి వసూలుచేసే ఒక శాతం సెస్ ఈ సంక్షేమ నిధికి వెళుతుంది. వైసీపీ సర్కారు అధికారంలోకి వచ్చేంత వరకు ఈ సంక్షేమ బోర్డులో సుమారు రూ.1,600 కోట్లు ఉంది. రూ.110 చెల్లించి సభ్యత్వం తీసుకున్న కార్మికులకు సంక్షే బోర్డు నుంచి ఆర్థిక సహాయాన్ని చేస్తుండేవారు. ప్రమాదవశాత్తూ చనిపోతే రూ.5 లక్షలు, సాధారణ మరణం అయితే రూ.2 లక్షలు, వివాహాలు, చదువులకు, ఇతర అవసరాలకు ఆర్థిక సహాయాన్ని సంక్షేమ బోర్డులోని నిధులు నుంచి చేస్తుండేవారు. అయితే, వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్దిరోజుల్లోనే ఈ సంక్షేమ బోర్డును రద్దు చేయడంతోపాటు అందులోని నిధులను ఇతర శాఖలకు బదలాయించింది. దీనిపై కార్మికుల పోరాటం సాగించినా ఫలితం లేకుండా పోయింది. పెళ్లిళ్లు, ప్రమాదాలు, ఇతర అవసరాల కోసం సాయం కావాలంటూ వందలాది మంది చేసుకున్న దరఖాస్తులను పక్కనపడేసింది. అలాగే, ఈ బోర్డులోని నిధులు నుంచి వేసవి కాలంలో భవన నిర్మాణ రంగ కార్మికులు పనిచేసే ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటుచేయాలి. ఇతర రాష్ట్రాల్లో భవన నిర్మాణ రంగ కార్మికులకు పెన్షన్ అందిస్తున్నారు. ఇక్కడ అటువంటి పరిస్థితి లేదు.

వేలాది మంది భవన నిర్మాణ కార్మికులు

ఉమ్మడి విశాఖ జిల్లాలో భవన నిర్మాణ రంగ కార్మికులు సుమారు 1.5 లక్షల మంది ఉంటారు. నగర పరిధిలోనే లక్ష మంది ఉంటారు. వీరంతా ఉమ్మడి ఉత్తరాంధ్ర జిల్లాల్లోని అనేక ప్రాంతాల నుంచి వలస వచ్చారు. ఎక్కువగా ఇసుకతోట,మద్దిలపాలెం, వెంకోజీపాలెం, ఆరిలోవ, సీతంపేట, ఎన్ఏడీ, గోపాలపట్నం తదితర ప్రాంతాల్లో నివాసం ఉంటున్నారు. భవన నిర్మాణ రంగంలో పనిచేసే వారిలో తాపీ మేస్త్రీ, మట్టి కార్మికుడు, రాడ్ బెండింగ్, పరంజీ మేస్త్రీ, ప్లంబర్, కార్పెంటర్, మార్బుల్స్, తదితర పనులు చేసే వాళ్లు ఉంటారు. వీరికి రోజువారీ మహిళలకు రూ.400 నుంచి 600, పురుషులకు రూ.600 నుంచి రూ.800 వరకు చెల్లిస్తుంటారు. అయితే, ప్రస్తుతం నెలలో పది రోజులు పని దొరకడం కూడా కష్టంగా ఉంటోందని చెబుతున్నారు.

జిల్లా ఓటర్లు 19.8 లక్షలు

... 5వ పేజీ తరువాయి

5,794 మంది, గాజు వాకలో 4,793, పెందుర్తిలో 4,478, దక్షిణంలో 3,333, పశ్చిమలో 3,012 మంది కొత్తగా చేరారు. ఎన్నికల నోటి ఫికేషన్ విడుదల (ఈనెల 18న ఎన్నికల నోటిఫికేషన్ విడుదలచేస్తారు)కు నాలుగు రోజుల ముందు వరకూ అంటే ఈనెల 14వ తేదీ వరకూ కొత్త ఓటర్లు తమ పేరు నమోదుకు దరఖాస్తు చేసుకోవచ్చు. దీంతో ఓటర్ల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.

అదీప్‌రాజ్ అధికార దుర్వినియోగం

... 5వ పేజీ తరువాయి

పార్కు స్థలంలో కల్యాణ మండపం నిర్మాణం పనులు చేపడుతున్నారు. పార్కు స్థలంలో నిర్మాణం ఎలా చేపడతారంటూ చాలామంది అభ్యంతరం వ్యక్తంచేశారు. ఒక వర్గం ఎమ్మెల్యే అదీప్‌రాజ్‌ని ఆశ్రయించింది. ఎన్నికల్లో తనకు అండగా ఉంటే ఆ పనిచేసి పెడతానని, తానే కల్యాణ మండపం నిర్మిస్తానని వారికి ఆయన హామీ ఇచ్చారు. అన్నదే తడవుగా పునాదులు తీసి పనులు ప్రారంభించారు. గత రెండు నెలలుగా ఈ వ్యవహారం నడుస్తుండడంతో మార్చి 4వ తేదీన కొందరు స్పందనలో ఫిర్యాదు చేశారు. ఎటువంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ స్థలంలో నాలుగు అంతస్థుల కల్యాణ మండపం నిర్మిస్తున్నారంటూ అధికారులకు తెలియజేశారు. జీవీఎంసీ టౌన్‌ప్లానింగ్ విభాగానికి ఈ సమస్య పరిష్కరించాలని రిఫర్ చేశారు. మార్చి 19వ తేదీలోగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అధికారులు వచ్చి పార్కు స్థలంలో పనులు చేపట్టకూడదని స్పష్టంచేశారు. అయితే దీని వెనుక ఎమ్మెల్యే అదీప్ రాజ్ ఉండడంతో అధికారులు నిర్మాణం జోలికి పోలేదు. ఈ నెల 4వ తేదీ వస్తే ఫిర్యాదు చేసి నెల రోజులు అవుతుంది. ఎటువంటి చర్యలు చేపట్టలేదు. ఇదిలావుండగా ఆదివారం (మార్చి 31వ తేదీ) ఎమ్మెల్యే అదీప్ రాజ్ అక్కడికి వచ్చి దగ్గరుండి శ్లాబ్ వేయించారు. సుమారు 45 నిమిషాలు ఆయన అక్కడే ఉన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో చిన్న సమావేశం ఏర్పాటుచేయగా, అధికారులు ఏమీ చేయలేరని, తాను అంతా చూసుకుంటానని వారికి భరోసా ఇచ్చారు. అనుమతులు లేకుండా నిర్మాణం చేపట్టడం, పైగా పార్కుకు కేటాయించిన స్థలాన్ని దుర్వినియోగం చేయడం ఎమ్మెల్యే స్థాయి నాయకుడికి తగునా?..అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఎన్నికల సమయంలో ఇలాంటి వ్యవహారం.. ఓటర్లను లోబరుచుకోవడం కిందకే వస్తుందని, ఆ కోణంలో దీనిపై విచారణ చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

పంచాయతీల మెడపై ఈపీడీసీఎల్ కత్తి

... 5వ పేజీ తరువాయి

రూ.7.78 కోట్లు రావలసి వున్నట్టు పంచాయతీరాజ్ కమిషనరేట్‌కు ఈపీడీసీఎల్ నివేదిక ఇచ్చింది. కానీ, రూ.4.16 కోట్లు మాత్రమే బకాయి ఉన్నట్టు జిల్లా పంచాయతీ అధికారులు లెక్కలు చూపిస్తున్నారు. ఈ రెండింటిపై స్పష్టత ఇవ్వాలని ఈపీడీసీఎల్‌ను జిల్లా పంచాయతీ అధికారులు కోరారు. ప్రతి పంచాయతీలో వీధి దీపాలు, తాగునీటి మోటార్లకు వేర్వేరుగా విద్యుత్ మీటర్లు ఉండాలని, అయితే చాలాచోట్ల ఒకటే మీటరు ఉండడంతో స్లాబ్ మారి ఎక్కువ బిల్లులు వస్తున్నాయని సర్పంచులు చాలాకాలం నుంచి చెబుతున్నారు. దీనికితోడు 2021లో సర్పంచులుగా బాధ్యతలు తీసకున్న వెంటనే 2019-20లో కేంద్రం నుంచి వచ్చిన 14వ ఆర్థిక సంవత్సరం బకాయిలు, 2020-21, 2021-22లో 15వ ఆర్థిక సంఘం నిధులను...విద్యుత్ బకాయిల కింద వైసీపీ ప్రభుత్వం తీసేసుకుంది. పంచాయతీల నుంచి తీసుకున్న సొమ్ములు ఎంత?, వాటిలో విద్యుత్ బకాయిల కింద ఎంత చెల్లించారు?...అనేది అటు ప్రభుత్వం గానీ ఇటు ఈపీడీసీఎల్ గానీ ఇంతవరకూ లెక్కలు చెప్పలేదని సర్పంచులు చెబుతున్నారు. ఆ విషయం తేల్చకుండా ఇప్పుడు బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేయడం ఏమిటని నిలదీస్తున్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో సమస్యను వినేందుకు ఉన్నతాధికారులు ముందుకు రావడం లేదంటున్నారు. బకాయిలు చెల్లించాలని ఈపీడీసీఎల్ అధికారులు ఒత్తిడి తేవడం, అందుకు పంచాయతీ అధికారులు వంత పాడడంపై సర్పంచులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఎంతసేపు బకాయిలు చెల్లించాలని అడుగుతున్న అధికారులు, గతంలో తీసుకున్న సొమ్ముకు లెక్కలు చెప్పకపోవడంలో అంతర్యమేమిటని ప్రశ్నిస్తున్నారు. దీనిపై త్వరలో సర్పంచులతో సమావేశం నిర్వహిస్తామని ఆనందపురం మండలంలో పలువురు సర్పంచులు చెబుతున్నారు.

పాఠశాల భవనం ప్రారంభం

భీమునిపట్నం (రూరల్) ఏప్రిల్ 1 : తూడెం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో దివీస్ కంపెనీ రూ. 32.56 లక్షలతో నిర్మించిన అదనపు భవనాన్ని ఆ సంస్థ జనరల్ మేనేజరు ఎంఎస్ రావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో విద్యాభివృద్ధి కోసం తమ కంపెనీ ఇటువంటి సేవా కార్యక్రమాలు చేపడుతుందన్నారు. భవనంలో సైన్స్ ప్రయోగశాల, గ్రంథాలయం ఏర్పాటు చేసినట్టు చెప్పారు. అలాగే అన్ని పాఠశాలలకు తాగునీటి సదుపాయం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం అప్పన్న, రిటైర్డ్ హెచ్ఎం సూర్యనారాయణ, దివీస్ సామాజిక సేవా విభాగం ప్రతినిధులు సురేష్‌కుమార్, శ్రీనివాస్, శేఖర్‌బాబు, నరసింహ, తదితరులు పాల్గొన్నారు

'పింఛన్ల పంపిణీపై వైసీపీ విమర్శలు సరికాదు'

భీమునిపట్నం, ఏప్రిల్ 1 : వలంటీర్ల ద్వారా సామాజిక పింఛన్లు పంపిణీ చేయవద్దని ఎన్నికల సంఘం ఆదేశిస్తే, వైసీపీ నాయకులు, సజ్జల రామకృష్ణారెడ్డి ప్రతిపక్షాలపై నిందలు మోపడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు విమర్శించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కేవలం ప్రతిపక్షాలపై బురద జల్లేందుకే సజ్జల టీడీపీ అధినేత చంద్రబాబుపై ఆరోపణలు చేస్తున్నారని చెప్పారు.

క్రిమినల్ చట్టాలపై అవగాహన

సాగర్‌నగర్, ఏప్రిల్ 1 : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ లా ఆధ్వర్యంలో సోమవారం నుంచి క్రిమినల్ చట్టాలపై అవగాహన సదస్సు ప్రారంభమైంది. ఒడిశాలోని కిట్ విశ్వవిద్యాలయం మానవహక్కుల చట్టాల విభాగం ఛైర్మన్ ప్రొఫెసర్ భవానీ ప్రసాద్ పాండా ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఇండియన్ పీనల్ కోడ్ చారిత్రక నేపథ్యంతో పాటు భారతీయ చట్టాల గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి గీతం స్కూల్ ఆఫ్ లా డైరెక్టర్ ప్రొఫెసర్ అనితారావు అధ్యక్షత వహించారు.

విద్యార్థులకు ప్రోత్సాహకాలు

తగరపువలస, ఏప్రిల్ 1 : చిట్టివలస కృష్ణా డిగ్రీ కళాశాలలో సెమిస్టర్ ఫలితాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు కళాశాల యాజమాన్యం సోమవారం ప్రోత్సాహకాలు అందించింది. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ బి. నరసింగరావు మాట్లాడుతూ తొమ్మిది పాయింట్లు దాటిన వారు 20 మంది కాగా ఎనిమిది పాయింట్లు దాటిన వారు 20 మంది ఉన్నారని చెప్పారు.

నిరుపేదలకు భోజనం

భీమునిపట్నం (రూరల్), ఏప్రిల్ 1 : తగరపువలసలోని నిరుపేదలకు ప్రతి ఆదివారం భోజన సదుపాయం అందిస్తున్న టీచర్స్ హెల్ప్ సంస్థ ఆ కార్యక్రమాన్ని ప్రారంభించి ఏడాది పూర్తయిన సందర్భంగా సోమవారం 12 రకాల ఆహార పదార్థాలతో విందు భోజనాలు అందించింది. తగరపువలస, భీమిలిలోని పలు ప్రాంతాల్లో ఉంటున్న నిరుపేదలకు, సంచార జాతుల వారికి భోజనాలు అందజేశారు.

'కాంగ్రెస్‌తోనే ప్రత్యేక హోదా'

మద్దిలపాలెం, ఏప్రిల్ 1 : కాంగ్రెస్ పార్టీ విజయంతోనే రాష్ట్రానికి ప్రత్యేక హోదా వస్తుందని ఆ పార్టీ యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొయ్యి రామకృష్ణ అన్నారు. సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణలో ఆరు గ్యారంటీలు పెట్టిన కాంగ్రెస్, ఏపీలో తొమ్మిది గ్యారంటీలు ప్రకటించడం ఆనందంగా ఉందన్నారు. తొమ్మిది గ్యారెంటీలతో రాష్ట్ర భవిష్యత్తు మారిపోతుందన్నారు.

సంపత్ వినాయగర్ ఆలయంలో సంపూర్ణ అన్నదానం పునఃప్రారంభం

సిరిపురం, ఏప్రిల్ 1 : సంపత్ వినాయగర్ ఆలయంలో సోమవారం నుంచి సంపూర్ణ అన్నదానం కార్యక్రమాన్ని పునఃప్రారంభించారు. తొలిరోజు సుమారు 50 మంది భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఆలయానికి వచ్చిన విరాళాలతో అన్నసమారాధన ఏర్పాట్లు చేస్తున్నట్టు ఆలయ ధర్మకర్త టీఎస్ చోళన్ తెలిపారు.

ఎండాడలో మజ్జిగ చలివేంద్రం

ఎండాడ, ఏప్రిల్ 1 : ఎండాడ - రుషికొండ డబుల్ రోడ్డులోని స్కైలైన్ అపార్ట్‌మెంట్స్ ప్రాంతంలో అనన్యా ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సోమవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాన్ని 8వ వార్డు జనసేన అధ్యక్షుడు శాఖరీ శ్రీనివాస్ ప్రారంభించారు.

సినిమా గైడ్

- **టిల్లు స్క్వేర్ :** జగదాంబ, మెలోడి, శరత్, శ్రీరామ, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం), మోహిని, లక్ష్మీకాంత్ (గాజువాక), అరుణ (పెదగంట్యాడ), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), లిఖిత (శ్రీహరిపురం), సీతారామయ్య (పరవాడ), నటరాజ్-1 (పెందుర్తి), శ్రీరాములమ్మ (తగరపువలస)
- **గాడ్జిల్లా వర్సెస్ కాంగ్ :** శారద, శ్రీవెంకటేశ్వర, కామేశ్వరి, గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), సుకన్య (గోపాలపట్నం), లక్ష్మీకాంత్, మోహిని (గాజువాక), నటరాజ్-2 (పెందుర్తి)
- **ఆడుజీవితం :** శ్రీలీలామహల్, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), మౌర్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), గణేష్ (తగరపువలస)
- **ఓం భీం బుష్ :** సంగం, కామేశ్వరి, రమాదేవి, నరసింహ (గోపాలపట్నం), శ్రీకన్య-2 (గాజువాక), తాతా (తగరపువలస)
- **ప్రేమలు :** శ్రీకన్య, దుర్గ (మధురవాడ), లక్ష్మీకాంత్ (గాజువాక)

రైతు బజార్‌లో ధరలు (కిలో/ రూ.ల్లో)

ఉల్లిపాయలు 23, టమాటా 18, వంకాయలు (తెలుపు) 22, వంకాయలు (నలుపు) 22, బెండకాయలు 22, పచ్చిమిర్చి 44, కాకరకాయలు 34, బీరకాయలు 46, ఆనపకాయలు 12, కాలీఫ్లవర్ 22, క్యాబేజ్ 22, క్యారేట్ 30, దొండకాయలు 22, బంగాళా దుంపలు 20, అరటికాయ (పె)7, మునక్కాడలు (కిలో) 32, అల్లం (పాతది) 150, బరబటి 26, ముల్లంగి 16, నిమ్మకాయలు (కిలో) 95, గోరుచిక్కుడు 30, దోస కాయలు 16, వెల్లుల్లి (పెద్దవి) 160, కొబ్బరికాయ (పెద్దది) 22, బీన్స్ (పెన్సిల్) 54, ఆగాకర 52, పొటల్స్ 46, కీరదోస 24, కాప్సికమ్ 64, పొట్లకాయ (పెద్దది) 20, చేమదుంపలు 40, చిలగడదుంపలు 30, కంద 60, దేముడు చిక్కుడు 64, కొండఉసిరి 90, కరివేపాకు (కిలో) 40, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 3, పాలకూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 55, బూడిద గుమ్మడికాయ 30, కర్రపెండలం 24, మామిడి అల్లం 70, బొప్పాయి 34, జామకాయలు (కిలో) 40.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	415
విజయనగరం	419
శ్రీకాకుళం	419

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	--	107
ఫారం ధర	--	127
విత్ స్కిన్	--	224
స్కిన్‌లెస్	--	234

మరికొన్ని సిటీ వార్తలు పేజీ I లో..

టీడీపీతోనే బీసీల అభ్యున్నతి సాధ్యం

విశాఖ టీడీపీ ఎంపీ అభ్యర్థి శ్రీభరత్



కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ అభ్యర్థి శ్రీభరత్, ఎమ్మెల్యే వెలగపూడి

పెదవాల్తేరు, ఏప్రిల్ 1 : టీడీపీ పాలనతోనే బీసీలకు చట్ట సభల్లో ప్రాధాన్యత లభిస్తుందని ఆ పార్టీ విశాఖ ఎంపీ అభ్యర్థి ఎం. శ్రీభరత్ అన్నారు. వైసీపీ పేదలను ఆదుకునే ప్రభుత్వం కాదని, వారిని బానిసలుగా మార్చే ప్రభుత్వం అని విమర్శించారు. సోమవారం ఆయన 19వ వార్డులో కార్పొరేటర్ నొల్లి నూకరత్నం ఆధ్వర్యంలో జరిగిన జయహో బీసీ సభలో మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వం బీసీలకు వంద కార్పొరేషన్లు ఏర్పాటు చేసినా.. రూపాయి ఇవ్వకుండా ఉత్సవ విగ్రహాలుగా మార్చిందన్నారు. ఐదేళ్లుగా బీసీలకు ఎటువంటి వ్యక్తిగత రుణాలు, పథకాలు అమలు చేయలేదని చెప్పారు. ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని కోరారు. తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు మాట్లాడుతూ బలహీన వర్గాలకు చట్ట సభల్లో ప్రాతినిధ్యం టీడీపీతోనే సాధ్యమని, టీడీపీ హయాంలో బీసీలకు అనేక సంక్షేమ పథకాలు అందించడమే కాకుండా వారి అభ్యున్నతికి ఎంతగానో కృషి చేశామని తెలిపారు.అధికారంలోకి వచ్చిన తరువాత బీసీలకు సముచిత స్థానం కల్పిస్తామని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం బీసీలను నమ్మించి మోసం చేసిందన్నారు. అనంతరం ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తెడ్డు రాజు, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బొత్స ఝాన్సీని, ముత్తంశెట్టిని పరిచయం చేస్తున్న వైవీ సుబ్బారెడ్డి



క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

జగన్ పాలనకు మరోసారి పట్టం కట్టండి

వైసీపీ రీజనల్ కోఆర్డినేటరు సుబ్బారెడ్డి

పద్మనాభం,ఏప్రిల్ 1 : పాదయాత్రలో ఇచ్చిన హామీల మేరకు ముఖ్యమంత్రి జగన్ నవరత్నాలు పథకాల ప్రజలకు సంక్షేమం పాలన అందిస్తున్నారని, వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు మరోసారి పట్టం కట్టాలని ఆ పార్టీ రీజనల్ కోఆర్డినేటరు వైవీ సుబ్బారెడ్డి కోరారు. సోమవారం రాత్రి రెడ్డిపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రచార సభలో ఆయన మాట్లాడారు. గ్రామ సచివాలయాలు, వలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజల ముంగిటకే ప్రభుత్వ సేవలు అందిస్తూ దేశానికే ఆదర్శంగా నిలిచిన వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపడానికి మూడు పార్టీలు కూటమిగా ఏర్పడి వస్తున్నారని, 2014-19 లో వారు అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఎలా మోసం చేశారో నిలదీయాలన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జన్మభూమి కమిటీల ద్వారా అవ్వా, తాతలకు ఇవ్వాల్సిన పింఛన్లకు ఎన్నో అవరోధాలు కల్పించారన్నారు. ప్రతి ఎన్నికలకు ఒక్కో నియోజకవర్గాన్ని మారుస్తూ వస్తున్న టీడీపీ అభ్యర్థికి ఈ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే ముత్తంశెట్టి నియోజకవర్గాన్ని రూ.2200 కోట్లతోను, పద్మనాభం మండలాన్ని రూ.400 కోట్లతోను, రెడ్డిపల్లి గ్రామాన్ని రూ.34 కోట్లతో అభివృద్ధి చేశారని, ఎమ్మెల్యేగా మరోసారి ఆయన పట్టం కట్టాలన్నారు.విశాఖ ఆడపడుచు, విద్యాధికురాలు బొత్స ఝాన్సీని ఎంపీగా గెలిపించి ఈప్రాంత అభివృద్ధికి పాటుపడడానికి అవకాశం కల్పించాలని కోరారు. విశాఖ వైసీపీ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ మాట్లాడుతూ వెనుకబడిన ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందాలంటే విశాఖ పరిపాలన రాజధాని కావాలని, భీమిలి కేంద్రంగా విశాఖను రాజధానిగా చేయగానికి సంకల్పించిన జగన్‌కు మరోసారి పట్టం కట్టాలన్నారు. ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని నిత్యం సందర్శిస్తూ ప్రజల సంక్షేమానికి నిరంతరం పాటుపడ్డామన్నారు. కోట్లాది రూపాయలతో గత పాలకులు చేయని విధంగా నియోజకవర్గాన్ని, గ్రామాలను అభివృద్ధి చేశా మని చెప్పారు. ప్రజలకు మాయమాటలు చెప్పి మరోసారి మోసం చేయడానికి వస్తున్న గంటాకు ఓటమి రుచిని చూపించాలన్నారు. అంతకుముందు పద్మనాభం జంక్షన్ నుంచి రెడ్డిపల్లి వరకు ఊరేగింపు చేపట్టారు. కార్యక్రమంలో మాజీ మంత్రి బాలరాజు, వైసీపీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు, జెడ్పీ వైస్ ఛైర్మన్ గిరిబాబు, ఎంపీపీ రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

గంటాకు నేనేంటో చూపిస్తా

భీమునిపట్నం : ఇప్పటివరకూ అవంతిలో ప్రేమనే చూసావు. రేపటి నుంచి నేనేంటో చూపిస్తా అని భీమిలి ఎమ్మెల్యే, వైసీపీ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, టీడీపీ అభ్యర్థి గంటా శ్రీనివాసరావును హెచ్చరించారు. సోమవారం ఆయన తన క్యాంప్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఐదేళ్లకోసారి నియోజకవర్గాలు మారుస్తూ విలువలు,విశ్వసనీయత లేని వ్యక్తి గంటా అని విమర్శించారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా చేసిన వ్యక్తి మొదటి జాబితాలో టికెట్ తెచ్చుకోలేకపోయారని ఎద్దేవా చేశారు. కరోనా సమయంలో ఉత్తర నియోజకవర్గం ప్రజల ముఖం కూడా చూడని గంటాకు ప్రజలు ఎందుకు ఓటు వేయాలని ప్రశ్నించారు. తన రియల్ ఎస్టేట్ వ్యాపారంలో బినామీలుగా ఉన్న వారంతా మళ్లీ ఆ పంచన చేరుతున్నారని చెప్పారు. తమ కార్యకర్తలకు ఫోన్లు చేసి బెదిరించడం, డబ్బులిస్తామని ప్రలోభపెట్టడం చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. సమావేశంలో 8 వార్డు కార్పొరేటర్ లొడగల అప్పారావు, నాయకులు సోంబాబు, పోతిన హనుమంతరావు, శ్రీను, పోలిరెడ్డి, లొడగల రామ్మోహన్ ఉన్నారు.



ఆందోళన చేస్తున్న మన్యాలపేట గ్రామస్తులు

రహదారి మూసివేతపై మన్యాలపేటలో ఆందోళన

భీమునిపట్నం, ఏప్రిల్ 1 : పట్టణంలోని దొర తోట రోడ్‌ను ఆనుకుని వున్న మన్యాలపేట రహదారికి అడ్డంగా బడాబాబులు ఫెన్సింగ్ ఏర్పాటు చేయడంతో గ్రామస్తులు సోమవారం ఆందోళనకు దిగారు. తాళ్లవలస పంచాయతీ సర్వే నంబరు 217/3లో వున్న మూడెకరాల విస్తీర్ణం కలిగిన ఈ స్థలంలో ఎప్పటి నుంచో తాళ్లవలస నుంచి ఉగ్రనరసింహస్వామి గుడి, నేరెళ్లవలస కాలనీ, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మీదుగా భీమిలి వెళ్లేందుకు రహదారి ఉంది. అకస్మాత్తుగా సోమవారం ఉదయం ఫెన్సింగ్ పోల్స్‌తో ఏర్పాట్లు జరుగుతుండడంతో తాళ్లవలస టీడీపీ ఎంపీటీసీ సభ్యుడు కోరాడ రమణ ఆధ్వర్యంలో గ్రామస్తులు పనులను అడ్డగించి, ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గొల్లల తాళ్లవలసలో వున్న చెరువుకు, శ్మశానానికి వెళ్లడానికి గ్రామస్తులు పూర్వం నుంచీ ఈ రహదారిను వినియోగిస్తున్నారన్నారు. భీమిలి వరకూ లింక్ రహదారిగా వున్న ఈ రోడ్డును ప్రజలకు ఇబ్బంది కలిగేలా బడాబాబులు కంచె ఏర్పాటు చేయడం దారుణమన్నారు. ఆ భూమి తాళ్లవలస గ్రామానికి చెందిన ఎం. అప్పలనరసింహరాజు డి.పారం పట్టాగా వుందని, ఇటీవల వచ్చిన జీవో ఆధారంగా ఆ భూమిని రెగ్యులైజేషన్ చేయడంతో బడాబాబులు రంగంలోకి దిగారని తెలుస్తుందని ఆరోపించారు. కాగా ఈ విషయమై ఆర్ఐ మల్లేశ్వరరావు వద్ద 'ఆంధ్రజ్యోతి' ప్రస్తావించగా సంబంధిత సర్వే నంబరు రెగ్యులైజేషన్‌కు పెట్టారని పరిశీలించి ఉన్నతాధికారులకు తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గొలగాని రాము, కొయ్య రామకృష్ణ, గొలగాని సూరిబాబు, మన్యాల వరహాలు, మన్యాల రామకృష్ణ, కోలా చిన్న రమణ, బోర సూరిబాబు, అక్కరమాని రవి, నక్కిళ్ల వెంకట రమణ, పల్లా లక్ష్మణ్, పాసి రమణ పాల్గొన్నారు.

'పింఛన్ల పంపిణీపై పునరాలోచించాలి'

భీమునిపట్నం, ఏప్రిల్ 1 : వలంటీర్లను పింఛన్ల పంపిణీ విధుల నుంచి తొలగిస్తూ ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయంపై పునరాలోచన చేయాలని భీమిలి ఎమ్మెల్యే, వైసీపీ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు కోరారు. సోమవారం సాయంత్రం ఆయన తన క్యాంప్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో 58 లక్షల మంది సామాజిక పింఛన్‌దారులు ఉన్నారని, వారందరికీ ప్రతి నెలా 1న ఇంటికి వెళ్లి వలంటీరు సొమ్ము అందజేస్తున్నారని చెప్పారు. జూన్ 4 వరకూ కోడ్ అమలులో ఉంటుందని, మూడు నెలలు లబ్ధిదారులు ఎండల్లో సచివాలయాలకు వెళ్లలేరని అభిప్రాయపడ్డారు. పేదలను ఇబ్బంది పెట్టడమే చంద్రబాబు లక్ష్యమని విమర్శించారు. కరోనా సమయంలో వలంటీర్లు ఎంతో సేవ చేశారని, మోదీ కూడా అభినందించారని గుర్తు చేశారు. కేవలం రాజకీయ దురుద్దేశంతోనే చంద్రబాబు కుతంత్రానికి పాల్పడ్డారని ఆరోపించారు.

లోకేశ్‌ను కలిసిన కోరాడ



భీమునిపట్నం (రూరల్), ఏప్రిల్ 1 : భీమిలి టికెట్ కేటాయింపుపై టీడీపీ అధిష్ఠానం పునరాలోచన చేయాలని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కోరాడ రాజబాబు కోరారు. సోమవారం ఆయన మంగళగిరిలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌ను కలిసి ఈమేరకు విన్నవించారు. ఐదేళ్లుగా పార్టీ కోసం ఎంతో కష్టపడి పని చేశానని, నమ్ముకున్న తనకు న్యాయం చేయాలని కోరారు.

విద్యార్థులకు ఉపకార వేతనాలు

మద్దిలపాలెం, ఏప్రిల్ 1 : మద్దిలపాలెంలోని కాకతీయ ఫంక్షన్ హాల్లో సోమవారం కాకతీయ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు కె. రాంబాబు మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు మూడేళ్లుగా స్కాలర్ అందిస్తున్నామన్నారు. నగరంలో 9వ తరగతి నుంచి డిగ్రీ వరకు మంచి మార్కులు సాధించిన 130 మందిని ఎంపిక చేసి ఒక్కొక్కరికి రూ.10 వేలు పంపిణీ చేశామని చెప్పారు.

భీమిలిలో గంటా పూజలు



గంటాతో పూజ చేయిస్తున్న దృశ్యం

భీమునిపట్నం, ఏప్రిల్ 1 : భీమిలి టీడీపీ అభ్యర్థి గంటా శ్రీనివాసరావు బీచ్‌రోడ్ లో వున్న తన నివాసంలో సోమవారం గణపతి హోమం నిర్వహించారు.ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ జరిగిన ఈ హోమంలో గంటా శ్రీనివాసరావు, ఆయన సతీమణి శారద, తనయుడు రవితేజ, బంధువులు పాల్గొన్నారు. అలాగే టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, యరబాల అనిల్‌ప్రసాద్, మహిళా నాయకులు గాడు చిన్ని కమారి లక్ష్మి, యరబాల కృష్ణవేణి, బోయి రమాదేవి, శతపతి మంగాదేవి పాల్గొన్నారు. గంటా ఈనెల 4న అన్నవరం గ్రామం నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభించనున్నట్టు తెలిసింది.

'టీడీపీ అభ్యర్థి గెలుపే లక్ష్యం'



ఆనందపురం, ఏప్రిల్ 1 : భీమిలి నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థి గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని మండల నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం వారు బోయపాలెంలో సమావేశమయ్యారు.ఈసందర్భంగా మాట్లాడుతూ ఐదేళ్లుగా పార్టీని నిలబెట్టిన కోరాడ రాజబాబుకు అధిష్ఠానం తగిన న్యాయం చేయాలని కోరారు. టీడీపీ అభ్యర్థి గంటా గెలుపునకు నాయకులు,కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలని నిర్ణయించారు. కొత్తగా పార్టీలోకి వచ్చిన వారికి ప్రాధాన్యత ఇవ్వకుండా పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పనిచేసిన వారిని గుర్తించి సముచిత స్థానం కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో మండల నాయకులు వానపల్లి లక్ష్మీ ముత్యాలరావు, మీసాల సత్యన్నారాయణ, గంద్రెడ్డి రమేష్, తాట్రాజు అప్పా రావు, బలిరెడ్డి మల్లికార్జునరావు, బొద్దపు శ్రీను పాల్గొన్నారు.

బాలిక ఆత్మహత్యపై దర్యాప్తు జరపాలని వినతి

మద్దిలపాలెం, ఏప్రిల్ 1 : కొమ్మాదిలోని చైతన్య పాలిటెక్నికల్ కళాశాల విద్యార్థిని ఆత్మహత్యపై సమగ్ర దర్యాప్తు జరిపి, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా డెమొక్రటిక్ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ నగర కార్యదర్శి శివకృష్ణ కోరారు. సోమవారం ఏఐడీఎస్‌వో నాయకులు మద్దిలపాలెంలో ఉన్న సాంకేతిక విద్య కమిషనర్ నాగమణికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా శివకృష్ణ మాట్లాడుతూ లైంగిక వేధింపుల వల్ల బాలిక ఆత్మహత్య చేసుకుంటున్నానని తన తండ్రికి ఫోన్‌లో సందేశం పంపించిందన్నారు. కళాశాల యాజమాన్యం సహాయంతోనే విద్యార్థినులపై లైంగిక వేధింపులు జరుగుతున్నాయని ఆరోపించారు. దీనిపై విచారణ జరిపాలని కోరారు.

కార్మిక పక్షపాతి సుబ్బారావు



కొమ్మాది : సుబ్బారావు చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు

మద్దిలపాలెం/కొమ్మాది/మధురవాడ, ఏప్రిల్ 1 : మద్దిలపాలెంలోని సీఐటీయూ కార్యాలయం ఆవరణలో కామ్రేడ్ గొల్లపల్లి సుబ్బారావు వర్ధంతి సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కే ఎస్‌వీ కుమార్ మాట్లాడుతూ కార్మిక పక్షపాతి, ప్రజల ఆశాజ్యోతి సుబ్బారావు అన్నారు. కార్మికుల శ్రేయస్సు కోసం ఎనలేని కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు జేఆర్ నాయుడు, కృష్ణారావు, అనపర్తి అప్పారావు, వెంకటరావు, ఆదినారాయణ, కుమారి పాల్గొన్నారు. అలాగే 5వ వార్డులోని సీటూ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో మధురవాడ జోన్ ఉపాధ్యక్షుడు డి. అప్పలరాజు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కాకర శ్రీను, యూనియన్ నాయకులు బి.రాంబాబు, గోవింద, ఆర్.రవి, వై. చిన్న, పాల్గొన్నారు. ఏడో వార్డులో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ జోన్ అధ్యక్షుడు రామప్పడు, డి. అప్పలరాజు, రాంబాబు, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఒడిశా ఆవిర్భావ దినోత్సవం

సిరిపురం, ఏప్రిల్ 1 : సిరిపురంలో ఒడిశా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం ఉత్కల్ సంస్కృతిక సమాజ్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒడిశా సంప్రదాయ వంటకాలతో ఏర్పాటు చేసిన ఫుడ్‌ఫెస్టివల్‌ను ఉత్కల్ సమాజ్ అధ్యక్షుడు జేకే నాయక్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బి. మిల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాలతో పేదలకు మేలు

పెదవాల్తేరు, ఏప్రిల్ 1 : టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల వల్ల రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చోడే వెంకట పట్టాభిరామ్ అన్నారు. సోమవారం విజయనగరం ప్యాలెస్ లేఅవుట్ ప్రాంతంలో టీడీపీ నాయకులు భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు బైరెడ్డి పోతన్నరెడ్డి, నెక్కంటి రాజు, చిన్నిపిల్లి నరేంద్ర, వాసు, దేముడుబాబు, కాకి శివశంకర్ రెడ్డి, వరలక్ష్మి, జీవిత, గోపి, తారక, గోపమ్మ, వెంకటేష్, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రెడ్డిపల్లి ఉన్నత పాఠశాలలో 'ప్రేరణ'

పద్మనాభం, ఏప్రిల్ 1 : మండలంలోని రెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మనటీవీ ద్వారా ప్రసారం చేసే ప్రేరణ కార్యక్రమాన్ని ఎంఈఓ రమణ సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సన్యాసిరావు, ఉపాధ్యాయులు చిరంజీవి, అప్పారావు, హైమ పాల్గొన్నారు. అలాగే రెడ్డిపల్లి జెడ్పీ పాఠశాలకు సాయినాథ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో రిటైర్డు ప్రత్యేక డిప్యూటీ కలెక్టరు జయంతి రామ్మూర్తి స్మారకార్థం రూ. 50 వేలు విలువైన ఫర్నీచరు పంపిణీ చేశారు.

కోడ్ ఉల్లంఘనలపై పది కేసులు నమోదు

ఎంవీపీ కాలనీ, ఏప్రిల్ 1 : తూర్పు నియోజకవర్గంలో ఎన్నికల కోడ్ ఉల్లంఘనపై పది కేసులు నమోదు చేసినట్టు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ మయూర అశోర్ తెలిపారు. సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. పలు ఫిర్యాదుల నేపథ్యంలో ఐదుగురు వలంటీర్లు, ఇద్దరు శానిటరీ సూపర్‌వైజర్లు, మలేరియా విభాగం సిబ్బంది ఒకరిని విధుల నుంచి తొలగించినట్టు చెప్పారు. సచివాలయ అడ్మిన్‌ను సస్పెండ్ చేయాలని ప్రతిపాదించినట్టు తెలిపారు. అలాగే కోడ్ అమలులో ఉండగా పెదజాలారిపేటలో ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ కల్యాణ మండపం ప్రారంభించడంతో ఆయనపై కేసు నమోదు చేశామని పేర్కొన్నారు. అలాగే రూ. 12.20 లక్షల నగదు, 42 చీరలు, బీఎస్‌పీకి చెందిన ఒక ప్రచార రథం సీజ్ చేసినట్టు తెలిపారు. అన్ని పార్టీలు తమ కార్యకలాపాలకు సంబంధించి అనుమతులు తీసుకోవాలని స్పష్టం చేశారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ బృందాలు తమకు కేటాయించిన విధులను చేపడుతున్నాయని, నాలుగు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, మూడు ఎంసీసీ బృందాలు 24 గంటలూ పనిచేస్తున్నాయని తెలిపారు. మేజిస్ట్రీయల్ హోదా కలిగిన ఒక అధికారి ఆధ్వర్యంలో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం పని చేస్తుందన్నారు. ఎన్నికలకు సంబంధించి ఆయా పార్టీలు చేపడుతున్న ఖర్చుల పరిశీలనకు ఒక అధికారి ఉన్నారని పేర్కొన్నారు.

ఘనంగా ధ్వజ స్తంభం ప్రతిష్ఠాపన

భీమునిపట్నం, ఏప్రిల్ 1 : పట్టణంలోని భ్రమరాంబికా సహిత చోడేశ్వరాలయం, బాలాత్రిపుర సుందరి సహిత చంద్రశేఖర ఆలయాల వద్ద ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన సోమవారం ఘనంగా జరిగాయి.అలాగే ఆలయాల వద్ద సుబ్రహ్మేశ్వరస్వామి, కాలభైరవస్వామి, నాగబంధం విగ్రహాల ప్రతిష్ఠాపన కూడా వేదోక్తంగా నిర్వహించారు.



సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న కమాండెంట్

ఘనంగా 56వ బెటాలియన్ వార్షికోత్సవం

ఆనందపురం, ఏప్రిల్ 1 : మండలంలోని పందలపాక సమీపంలో ఉన్న 56వ ఇండో టిబెటిన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్ బెటాలియన్ వార్షికోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బెటాలియన్ కమాండెంట్ డీకే భటేరియా మాట్లాడుతూ 2014లో బెటాలియన్ ఏర్పాటు చేశామని, అప్పటి నుంచి బెటాలియన్ ద్వారా నిర్వహించిన విధులకు గాను మూడుసార్లు సర్వోత్తమ బెటాలియన్‌గా ఎంపికైందన్నారు. భవిష్యత్తులో కూడా బెటాలియన్ అన్ని రంగాల్లో రాణించడానికి జవానులు కృషి చేయాలని కోరారు. అనంతరం పదేళ్లలో నిర్వహించిన కార్యక్రమాలను వివరించారు.

7న కృత్రిమ అవయవాలకు పేర్లు నమోదు

సిరిపురం, ఏప్రిల్ 1 : పోర్టు కళావాణి ఆడిటోరియంలో ఈనెల 7న ఉచి తంగా కృత్రిమ అవయవాలు ఇవ్వడానికి కొలతలు తీసుకుని పేర్లు నమోదు చేయనున్నట్టు రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌కు చెందిన నారాయణ సేవా సంస్థాన్ ప్రతినిధులు తెలిపారు. సోమవారం వారు సిరిపురం బాలాజీ నగర్‌లో కృత్రిమ అవయవాల పంపిణీ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సన్ మూర్తి మాట్లాడుతూ నారాయణ సేవా సంస్థాన్ చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో దీనిపై విస్తృత ప్రచారం చేయాలన్నారు. నారాయణ సేవా సంస్థాన్ అధికార ప్రతినిధులు కౌశల్ పాలివాల్, హేమంత్ మెగ్వాల్, జగదీష్ మెగ్వాల్ మాట్లాడుతూ 7న శిబిరంలో కొలతలు స్వీకరించి మూడు నెలల్లో అవసరమైన కృత్రిమ అవయవాలు తయారు చేసి అందిస్తామన్నారు. వివరాలకు 83060 04824 ఫోన్ నంబర్‌ను సంప్రతించాలని వారు సూచించారు.